
# శాంతి

# SANTI

విశ్వమానవ సౌభ్రాతృత్వ సందేశము గల ఆధ్యాత్మిక మాసపత్రిక

August / సెప్టెంబరు - 2025

ప్రణవోధనుః శరోహ్యాత్మా బ్రహ్మతల్లక్ష్యముచ్యతే
అప్రమత్తేన వేధ్ధవ్యం శరవత్ తన్మయోభవేత్



పరమపూజ్య శ్రీ స్వామి ఓంకార్ మహారాజ్

జననం : 1895 మరణం : 1982

## లోకశాంతి ప్రార్థన

(వ్యక్తి శాంతికి - విశ్వశాంతికి)

పూజనీయమైన ఓ దివ్య స్వరూపా!
మా లోపలను వెలుపలను మీదను క్రిందను అంతటను
నిండియున్న ఓ సర్వాంతర్యామి! మా లోపల ప్రత్యణువు
నందును ఇమిడి యుండి మా నేత్రములకు నేత్రము,
కర్ణములకు కర్ణము, హృదయములకు హృదయము,
మనస్సులకు మనస్సు, శ్వాసలకు శ్వాస, ప్రాణములకు ప్రాణము,
ఆత్మలకు ఆత్మవై వెలుగొందు ఓ దేవా! ప్రేమైక మూర్తీ !
నిన్ను తెలుసుకొను భాగ్యము ఇప్పుడు ఇచ్చటనే మాకు ప్రసాదింపుము.
ఓ తేజోమయమూర్తీ! తూర్పు పడమరల
ఉత్తర దక్షిణముల, ఈ విశ్వము నందంతటను అందరును
నీ దివ్య తేజస్సును గ్రహింతురు గాక!
ఓ సచ్చిదానంద స్వరూపా !
ప్రతి మానవ హృదయమునందును, నానాజాతి మధ్యమునను
శాంతి సామరస్యములను ప్రతిష్ఠింపజేయుము.
ఓ దేవా! ఇదియే మా మనః పూర్వకమైన ప్రార్థన.

లోకాస్సమస్తా స్సుఖినో భవంతు !

ఓం శాంతి శ్శాంతి శ్శాంతిః

ఏకం సత్ విప్రా బహుధా వదంతి
ఒకే సత్యము అనేక విధములుగా బ్రహ్మజ్ఞులచే చెప్పబడినది.
- ఋగ్వేద సంహిత


# శాంతి
## SANTI

**విశ్వమానవ సౌభ్రాతృత్వ శాంతి సందేశ ఆధ్యాత్మిక మాసపత్రిక**

**స్థాపకులు : పరమపూజ్య శ్రీస్వామి ఓంకార్‌జీ మహరాజ్**

**సంపాదకులు : స్వామిని వినమ్రానంద**

VoL./ సంపుటి : **101**   September / సెప్టెంబరు **-2025**   No./ సంచిక : **9**



| వ.నెం. | విషయసూచిక | పేజి నెం. |
|---|---|---|
| 1. | ప్రార్థన | 2 |
| 2. | ధ్యానము - ఛాందోగ్యోపనిషత్ | 2 |
| 3. | శ్రీ ఓంకార్ ఆత్మకథ - అనువాదం : బొప్పన అరుణాదేవి | 5 |
| 4. | ఆనంద రామాయణం - పరిష్కర్త స్వామి సత్యాత్మానంద | 9 |
| 5. | ఏకజీవ వాదము - స్వామి బోధాత్మానంద | 13 |
| 6. | సర్వవేదాంత సిద్ధాంతసారసంగ్రహం<br>భగవత్పాద శ్రీ ఆది శంకరాచార్య విరచితం<br>టీకా-స్వామి బోధాత్మానంద సరస్వతి | 17 |
| 7. | దక్షిణామూర్తి స్తోత్రము - మానసోల్లాసము | 21 |
| 8. | కార్యక్రమములు | 26 |
| 9. | విరాళములు | 27 |



**ఈ పత్రికలో ప్రచురింపబడిన వ్యాసముల యొక్క భావాలకు రచయిత్రి / రచయితలే బాధ్యులుకాని, సంపాదకులు కారు.**

**జీవిత సభ్యత్వం రూ. 1000/- లు సాలుసరి రూ. 100/-**




# ప్రార్థన

**శ్లో॥ సింధూరారుణ విగ్రహాం త్రినయనాం మాణిక్యమౌళి స్ఫురత్**
**తారానాయక శేఖరాం స్మితముఖీ మాపీన వక్షోరుహామ్ ।**
**పాణిభ్యామ్ అళిపూర్ణ రత్నచషకం రక్తోత్పలంభిభ్రతీం**
**సౌమ్యాం రత్నఘటస్థ రక్తచరణాం ధ్యాయేత్ పరామంబికామ్ ॥**

**తా॥** పరదేవతయగు శ్రీ లలితాంబిక బాలసూర్యునివలె లేత యెఱుపు వన్నె గలిగి, ప్రకాశించుచున్న దివ్యమంగళ దేహము కలది. రత్న ఖచితమైన కిరీటమున చంద్రరేఖ గలది. మూడుకన్నులు గలది. చిఱునగవు గలది. మిక్కిలి ఉన్నతము, విశాలమైన వక్షఃస్థలము గలది. తుమ్మెదలు వ్రాలుచున్నట్టియు, రత్నఖచితమైనట్టియు, దివ్యమైనట్టియు, ఒక చేతిలో పానపాత్రము, మరియొక చేతిలో ఎఱ్ఱని పద్మము గలది. రతనాలు పొదిగిన పళ్ళెము నందు రక్తవర్ణము గల పాదాల నుంచిన మహాసౌమ్యమూర్తి యగు అంబికను ధ్యానించుచున్నాను.

# ధ్యానము
## ఛాందోగ్యోపనిషత్
**(శాంతి ఆశ్రమంలో చాతుర్మాస్య ప్రవచనములు)**

**బ్ర: పూర్ణచైతన్య**

**మంత్రము:-** యేన అశ్రుతం శ్రుతం భవతి అమతం మతం అవజ్ఞాతం విజ్ఞాతం ఇతి

దేనిని తెలుసుకుంటే సర్వము తెలుస్తుంది. దేనిని పొందడం వలన సర్వమును పొందుతాము? నిత్య సుఖం ఏ విధంగా లభిస్తుంది?

**మంత్రము:-** సదేవసోమ్య ఇదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయం. ఆహుః ఆసదేవే మగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయం తస్మాదసతః సజ్జాయత.

**మంత్రము:-** కుతస్తు ఖలు సోమ్య ఏవం స్యాద్ ఇతి హోవాచ కథం అసతః సజ్జాయతే ఇతి. సత్త్వేవ సోమ్య ఇదమగ్ర ఆసీత్ ఏకమేవాద్వితీయం.

ఉత్పత్తికి పూర్వం సత్ మాత్రమే ఉంది. ఈ సత్ యొక్క స్వరూపం ఏకం, ఏవ మరియు అద్వితీయం. కొందరు ఉత్పత్తికి పూర్వం అసత్ మాత్రమే ఉంది అని దాని యొక్క స్వరూపం ఏకం, ఏవ అద్వితీయం అంటున్నారు. అందువలన అసత్ నుండి సత్ అనేది ఉత్పత్తి అయినది అని వారి అభిప్రాయం.

సత్ అనగా "ఉన్నది" అని అర్థం. దీనియొక్క స్వరూపం అతి సూక్ష్మమైనది. ఎటువంటి భేదాలు లేనిది, అంతటా వ్యాపించి ఉన్నటువంటిది, ఒకటే అయి ఉన్నది, సంసారరహితమైనది, అవయవాలు లేనిది, చైతన్య స్వరూపము అని సర్వ

వేదాంత శాస్త్రముల ద్వారా అర్థమవుతుంది. ఏవ శబ్దమునకు అర్థం కేవలం. ఇదం అనగా నామములు, రూపములు, క్రియలుగా లభ్యమవుతున్న జగత్. ఆసీత్ అనగా ఈ నామరూప జగత్ పూర్వం అవ్యాకృతముగా ఉంది.

ఏకం అనే లక్షణము ద్వారా స్వగత భేదమును తొలగిస్తున్నారు. ఏవ అనే లక్షణము ద్వారా సజాతీయ భేదమును తొలగిస్తున్నారు. అద్వితీయము అనే లక్షణము ద్వారా విజాతీయ భేదమును తొలగిస్తున్నారు.

కొందరు ఈ జగత్ పూర్వం అసత్ అని ఉత్పత్తి తరువాత అది సత్ అని అర్థం చేసుకుంటున్నారు ఉదా: కుండ ఉంది, పుస్తకం ఉంది, పెన్ను ఉంది అంటున్నాము. వీటన్నింటిలో ఉన్నది అనేది ఏదైతే ఉందో అది పూర్వం అసత్ అని, వస్తువు ఉత్పత్తి అయిన తరువాత అది సత్ అని అంటున్నారు. ఉత్పత్తికి పూర్వం అసత్ అయితే అసత్‌కు లక్షణం అనేది ఉండదు. కానీ శృతి మాత ఏకం ఏవ అద్వితీయం అనే లక్షణాన్ని తెలుపుతుంది. కాబట్టి అసత్ అనడానికి అవకాశం లేదు.

మరి కొందరు ఉత్పత్తి అసత్ నుండి ఏర్పడింది అని అంటున్నారు. అసత్ నుండి ఏదైనా ఉత్పత్తి కావడానికి అవకాశం లేదు. ఉదా: కుందేటికొమ్ములు–అసత్, ఈ కుందేటి కొమ్ముల నుండి ఏదైనా ఉత్పత్తి చేయగలమా? లేదు. సంతానహీన స్త్రీ పుత్రుడు ఎండమావులలో స్నానం చేసి, ఆకాశ పుష్పమును ధరించి, కుందేటి కొమ్ములతో చేసిన బాణములతో దొంగలను సంహరిస్తున్నాడు అనేది సాధ్యమవు తుందా? లేదు. అసత్ నుండి ఏదైనా ఉత్పత్తి అయింది అనడానికి ఉదాహరణ లేదు కావున అసత్ నుండి ఉత్పత్తి అనేది సాధ్యం కాదు. సత్ నుండి మాత్రమే ఉత్పత్తి సాధ్యం. సత్ నుండి కూడా ఉత్పతికి సాధ్యమవుతుంది అనడానికి ఉదాహరణ లేదు. ఘటము నుండి మరొక ఘటము ఉత్పత్తి అవుతుందా? లేదు, కావున సత్ నుండి సత్ ఉత్పత్తి సాధ్యం కాదు అని మరికొందరి వాదన.

సత్యం సత్ నుండి మరొక సత్ ఉత్పత్తి కావడం లేదు, సత్ మాత్రమే నామ రూపాలుగా వ్యక్తమవుతుంది. ఉదా: మట్టి నుండి మరొక మట్టి ఉత్పత్తి కావడం లేదు, కానీ మట్టి మట్టిముద్దగాను, కుండగాను, గ్లాసుగాను వ్యక్తమవుతుంది. ఉన్నది మట్టి మాత్రమే. అదే విధంగా సత్ నామరూపాలైన జగత్ గా వ్యక్తమవుతుంది. కాబట్టి ఉన్నది సత్ మాత్రమే. సత్ అనేది నిరవయవం "నిష్కళం, నిష్క్రియం, శాంతం, నిరవద్యం, నిరంజనం" అని శ్వేతాశ్వతర ఉపనిషత్తులో తెలిపారు. దివ్యో హ్యయమూర్తః పురుషః సబాహ్యాభ్యన్తరోహి అజః అని ముండక ఉపనిషత్తులో సత్ నిరవయవం అని తెలిపారు. నిరవయవ సత్ వికారాలుగా ఎలా ఏర్పడుతుంది?

దోషము లేదు. తాడుయందు ఎటువంటి మార్పులు లేకుండానే పాము ఎలా ఉత్పత్తి అవుతుందో అదే విధంగా సత్ యందు ఎటువంటి మార్పులు లేకుండానే జగత్ ఉత్పత్తి అవుతుంది. శృతి మాత మట్టి కుండ ఉదాహరణను మాత్రమే చెబుతోంది, తాడు పాము ఉదాహరణను ఎక్కడ వివరించారు? ఆత్మబోధ ఉపనిషత్తులో తాడు పాము ఉదాహరణను వివరించారు. మట్టి మరియు కుండ ఉదాహరణ ప్రకారం మట్టిలో మార్పులు చెందితేనే కుండ ఉత్పత్తి అవుతుంది. కదా అనే సందేహం కలగవచ్చు. కానీ మట్టి నుండి కుండ ఉత్పత్తి అనేది ఎటువంటి వికారాలు లేకుండానే ఏర్పడుతుంది. వికారము అనగా పాలల్లో కొద్దిగా పెరుగు వేసాము, ఉదయానికి పాలు పెరుగు గా మారిపోయాయి. ఇక్కడ పాలు నశించిపోయి పెరుగుగా మారాయి. వికారము అనగా వస్తువు నశించి మరొక విధముగా వ్యక్తము కావడమే వికారం. మట్టిముద్ద రూపములోనూ, కుండ రూపములోనూ మట్టిగా లభ్యమవుతుంది అనగా మట్టిలో ఎటువంటి వికారాలు లేకుండానే నామరూపాలుగా వ్యక్తమవుతుంది. అదే విధంగా సత్ ఎటువంటి వికారాలు లేకుండా నామరూపాలుగా వ్యక్తమవుతుంది.

ఈ విచారణ ద్వారా అర్థం చేసుకోవలసినది "ఉన్నది కేవలం సత్ మాత్రమే" మిగతావన్నీ కేవలం నామరూపాలు మాత్రమే, నామరూపాలు దృశ్యం, ఏదైతే దృశ్యమో అది మిథ్య, నా యొక్క స్థూల శరీరము మిథ్య, అహంకారము మిథ్య, నా బంధువులు స్నేహితులు మిథ్య. నాకు బాగా ఇష్టమైన ఆహారం మిథ్య. ఇలా నేను ప్రతి నిత్యం దేనితో అయితే వ్యవహారం చేస్తున్నానో వాటినుండి నామ రూపాలను తొలగించి అందులో సత్‌ను మాత్రమే చూడగలగాలి. ఆ సత్ నేనై ఉన్నాను. సత్ నాకంటే వేరుగా లేదు. ఈ రకముగా నిరంతరం ఆలోచించడమునే నిదిధ్యాసనం లేదా ధ్యానము అన్నారు. ఈ అభ్యాసము వలన ధృఢ అపరోక్ష జ్ఞానం కలుగుతుంది తద్వారా మోక్ష ప్రాప్తి లభిస్తుంది.

"ఆనందోబ్రహ్మ" ఆనందమే భగవంతుడు. అహంకారమును సమూలముగ నాశనము చేసినచోటునే ఆయన యుండును. అహంకారము గర్వమును, కామమును, క్రోధమును పుట్టించును. అంతమును అనంతములో ఏకీభావము చేసిన యెడల గర్వము, కామము, క్రోధము నాశనమై హృదయములో ఆనందము, ఆత్మలో పరమశాంతిని కలిగించును. **–స్వామి ఓంకార్**

మొదట ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించుకోండి. మీరు చిన్న బుడగలాంటి వారై ఉండవచ్చు. ఇంకొకరు శిఖరాగ్రమంత ఎత్తయిన కెరటమే కావచ్చు. అయినా అపరిమితమయిన సముద్రమే ఆరెండింటికీ ఆధారం **–స్వామి వివేకానంద**

# శాంతి ప్రదాత శ్రీ ఓంకార్ స్వామిజీ ఆత్మకథ

**మూలం : స్వామిఓంకార్** **అనువాదం : బొప్పన అరుణాదేవి**

(గత సంచిక తరువాయి) **అధ్యాయం - 63**

## సేవలోని వైభవము

మార్చి 1958లో తూర్పుగోదావరి జిల్లా బోర్డ్ వారు చాలా దయతో తోటపల్లి ఆశ్రమంలో వైద్యశాల నిర్మాణం నిమిత్తమై 14 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు. మేము వారికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాము. ఆశ్రమము తరపున వైద్యశాల నిర్మాణానికి అందులో నాల్గవ వంతు భాగము 3,500 రూపాయలు మాత్రమే ఇవ్వగలిగాము. 'సెంట్రల్ సోషల్ వేల్ఫర్ బోర్డు' నుండి 15వేల రూపాయలు సంచార వైద్యశాల నిమిత్తము ఇచ్చారు. దానితో ఇంజను కొన్నాము. మిగిలిన భాగాలు భక్తుల నుండి విరాళాలు సేకరించి కొన్నాము. ఎంతో అంకిత భావముతో శాంతి ప్రచారము కోసం మెడికల్ ఆఫీసర్ తన సేవలను ఉచితంగా అందించ డానికి అంగీకరించారు.

1959 అక్టోబర్ నాటికి వైద్యశాల నిర్మాణము పూర్తి అయ్యింది. అలాగే పంచాయితీ సమితి వారు అందులో వైద్యసేవలు ప్రారంభించారు. ఆశ్రమము చుట్టు ప్రక్కల దాదాపు ఇరవై, ఇరవై అయిదు గ్రామాల ప్రజలకు దీని వలన వైద్య సేవలు అందుబాటులోనికి వచ్చాయి. ఇంక ఆశ్రమానికి వైద్యం నిమిత్తం రాలేని వారికోసం సంచార వైద్యశాల, వ్యాన్ ద్వారా అక్కడికి వెళ్ళి ఆయా గ్రామాల ప్రజలకు మందులు, వైద్యసేవలు అందించేవారము.

గ్రామాల్లోకి వెళ్ళినప్పుడు వ్యాన్‌లో వచ్చిన పిల్లలు భగవంతుని కీర్తిస్తూ సంకీర్తనలు, భజనలు చేసేవారు. అది విన్న గ్రామస్థులందరూ చుట్టూ గుమిగూడేవారు. అప్పుడు వైద్యుడు, నర్సులు అక్కడి వారందరి అవసరాలు అడిగి తెలుసుకుని వారికి అవసర మయిన వైద్యసహాయం అందించేవారు. వారిలో ఎవరికయినా ప్రత్యేకమయిన జాగ్రత్తలు తీసుకోవాల్సి వచ్చినా వైద్యశాలలో చేర్పించవలసి వచ్చినా వారిని వ్యాన్‌లో దగ్గరలోని వైద్యశాలలో చేర్పించేవారము. ఇక వ్యాన్‌లో వచ్చిన విద్యార్థులు గ్రామమంతా తిరిగి గ్రామస్థులకు పారిశుద్ధ్యం గురించి చెప్పి వారి సహాయం తీసుకుని వారితో కలిసి గ్రామమంతా శుభ్రం చేసేవారు. వైద్యులు, నర్సులు గ్రామస్థులకు పారిశుద్ధ్యం గురించి అవగాహన కల్పిస్తూ పరిసరాలను ఎలా శుభ్రంగా ఉంచుకోవాలి, వారి గృహాలను, గ్రామాన్ని ఎలా పరిశుభ్రంగా



ఉంచుకోవాలో, అలాగే వ్యక్తిగత శుభ్రత గురించి వారికి వివరంగా తెలియచెప్పేవారు.

ఆరోగ్యాన్ని జాగ్రత్తగా పరిరక్షించుకోవటం గురించి చక్కని ఉపన్యాసాలు కూడా ఉండేవి. సాధారణంగా వచ్చే జబ్బుల గురించి, వాటి గురించి కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి చెప్పేవారు. ఆరోగ్య పరిరక్షణ, వైద్యసేవలు అందించిన అనంతరము గ్రామములోని కూడలిలో సమావేశము ఏర్పాటు చేసేవారు. అలాంటి సమావేశాల్లో పూజ్యశ్రీ ఓంకార్ స్వామీజీ గారి సందేశాలను చదివి వినిపించేవారు. అవకాశము, సమయము బట్టి చక్కని భక్తి గీతాలను కూడా ఆలపించేవారు. చివరిలో విశ్వశాంతి ప్రార్థనని చెప్పి ఆ సమావేశాన్ని ముగించేవారు.

ఆశ్రమము ఈ నిస్వార్థమయిన సేవలను ఎలాంటి గౌరవాలు, పురస్కారాలు ఆశించి చేయటంలేదు. అయితే అవన్నీ కూడా దయాగుణం గల వ్యక్తుల సహకారము తోనే సాధ్యపడింది. ఇంకా ఇంకా విరాళాలు అవసరముంది. కేవలము మందులు, వైద్య పరికరాలు ఉంటే సరిపోదు. వైద్యసేవలు అందించాలంటే, మొబైల్ వ్యాన్ నడిపించడానికి పెట్రోల్ కావాలి. అలాగే డ్రైవరు, క్లీనరు, కాంపౌండరు, నర్సులు మొదలైన వారికి నెలవారి జీతాలు ఇవ్వాలి. అందువలన శాంతి మిషన్ దీనికోసం మానవతా దృక్పథంతో విరాళాలు ఇచ్చే దాతల కోసం ఎదురుచూస్తోంది. మా సంచార వైద్యశాల ద్వారా జరిగే సేవా కార్యక్రమాల్లో పాలుపంచుకునే గొప్ప అవకాశం తద్వారా వారికి కూడా లభిస్తుంది. మందులు తయారుచేసేవారు, వాటిని ప్రచారము చేసేవారు కూడా ఈ సేవా కార్యక్రమంలో పాలుపంచుకుంటూ మందులను ఉచితంగా అందించేవారు.

నలభై సంవత్సరాల అనుభవం గల గొప్ప వైద్యుడు డా॥ మార్కండేయ గారి గురించి నేను మీకు తప్పకుండా చెప్పాలి. ఆయన చేబ్రోలు డిస్పెన్సరీకి రూరల్ మెడికల్ ఆఫీసర్‌గా వచ్చారు. ఆయన అర్ధరాత్రి దాకా గ్రామాల్లో తిరుగుతూ పని చేస్తుండేవారు. మా ప్రాంతంలో రూరల్ మెడికల్ ఆఫీసర్ లేనందువలన ప్రభుత్వము ఆయనని మా డిస్పెన్సరీని కూడా చూసుకోవాల్సిందిగా ఆదేశించింది. అందువలన ఆయన వారానికి రెండుసార్లు వచ్చేవారు. రోగులు బండ్లు కట్టుకుని ఆయన చల్లని చేతుల ద్వారా వైద్యం పొందటానికి దగ్గరి నుండే కాకుండా దూర ప్రాంతాల నుండి కూడా వచ్చేవారు. ఆయన ఎంతటి అంకితభావం గల వైద్యుడంటే, ఒక పర్యాయం ఆయన స్వయంగా జబ్బుపడి ఎంతో బాధపడుతున్నప్పటికీ మా ఆశ్రమంలోని ఒక రోగికి వైద్యం చేయటం కోసం చీకటిలో ఐదు మైళ్ళ దూరం

నడిచి వచ్చారు. మా ఆశ్రమవాసి ఆయన కోసం ఎడ్లబండి, లాంతరుతో వెళ్ళటం మరిచిపోయినా, ఆయనే శ్రమపడి వచ్చారు. ఆయన నిరుపమానమయిన సేవ జీవనం అలాంటిది. మా ఆశ్రమము ఎంతో పుణ్యం చేసుకుంది, అలాంటి సేవా దృక్పథము, అంకిత భావము గల వైద్యుడిని పొందటానికి.

మా హృదయాలు సంతోషంతో ఉప్పొంగిపోతున్నాయి. మా విశ్వశాంతి ప్రార్థన బాగా ప్రచారమవుతున్నది. కారాగృహంలో నిర్బంధంలో ఉండే ఖైదీలు కూడా శాంతి ప్రార్థనలు చేస్తున్నారు. అందరూ మనవాళ్ళే కదా!

ప్రభుత్వము ఆశ్రమం తరుపున మా శాంతి మిషన్‌కి విశాఖపట్టణములోని కారాగారములోని ఖైదీలకు ఆధ్యాత్మికమయిన బోధలు, సూచనలు ఇవ్వమని ఆదేశించింది. మా వాల్తేరు ఆశ్రమము మేనేజరు శ్రీ బి.వి. రమణనాయుడు గారు ఆ ఖైదీలకు సహాయం చేయడానికి నిర్ణయించుకుని వారికి తరగతులు నిర్వహించారు. మేము ఆనందంతో ఆశ్చర్యపడే విధంగా ఖైదీలు ఎంతో ఆసక్తితో అవన్నీ చక్కగా నేర్చుకున్నారు. శాంతి ప్రార్థన వారిని ఎంతగా ప్రభావితం చేసిందంటే, వారిలో కొందరు దానిని ఫోటో కట్టించుకున్నారు. మరికొందరు ఖైదీలకిచ్చే నంబరు చుట్టూ మెడలో వేసుకున్నారు. భగవంతుడు ఎంత మంచివాడు!!

సిమెంటు గోడలు జైలును నిర్మించలేవు. మన మనస్సును మార్చుకుంటే జైలు కూడా స్వర్గంలాగా మారిపోతుంది. అంతా ఆ ఈశ్వరుని వైభవమే. ఇది శాంతి యొక్క వైభవము. భగవంతుడు విశాఖపట్టణంలోని జైలులోని ఖైదీలకు సుదీర్ఘమయిన జీవనాన్ని ప్రసాదించుగాక!

**ఆశ్రమానికి బస్సు మార్గము**

ఇప్పుడు కూడా అద్భుతాలు జరుగుతుంటాయి. ఆశ్రమ సభ్యులు, శ్రేయోభిలాషులు ఆశ్రమానికి బస్సు సౌకర్యము ఏర్పడటం ఒక అద్భుతంలాగా భావిస్తున్నారు. నలభై అయిదు సంవత్సరాల క్రితం 1917వ సంవత్సరంలో ఆశ్రమము ప్రారంభించినపుడు ఈ ప్రదేశమంతా భయంకరమైన కీకారణ్యంలాగ ఉండేది. అన్ని రకాల క్రూరమృగాలు పగలు కూడా యథేచ్ఛగా సంచరిస్తుండేవి. చిరుత పులులు, తోడేళ్ళు, ఎలుగుబంట్లు మొదలయినవి తరుచుగా కనబడేవి. ఒక చిన్న పూరిపాక కూడా లేదు. ఒకే ఒక మామిడిచెట్టు చల్లని నీడలో నివసించే వాడిని. రాత్రివేళల్లో చెట్టుపై ఉయ్యాల కట్టుకొని నిద్రించేవాడిని. ఆ ప్రదేశంలో మండ్రగబ్బలు, తేళ్ళు, కాళ్ళజెర్రిలు అన్నిరకాల విషసర్పాలు తిరుగుతుండేవి. ఒక



పెద్దపాము పుట్ట మొదట్లో కూర్చుని నేను ధ్యానము చేసుకునేవాడిని. ఆ రోజుల్లో ఎంతో స్వేచ్ఛగా, నిర్భయంగా, శాంతిగా ఉండేది.

నలభై ఐదు సంవత్సరాల కాలంలో రోడ్లు వచ్చాయి. గురుకులము కోసం ఎన్నో భవనాలు నిర్మించబడ్డాయి. అదేవిధంగా వైద్యశాల, ప్రింటింగ్ ప్రెస్, గ్రంథాలయము, ప్రార్థనా మందిరము, ఇంకా ధ్యానము చేసుకోవడానికి సాధకుల కోసం ఎన్నో కుటీరాలు, అతిథుల కోసం అతిథి గృహాలు నిర్మించబడ్డాయి. నిజంగా భగవంతుడు ఎంత మంచివాడు. మొదట్లో కనీసం నడవటానికి సరయిన దారి కూడా లేదు. ఎడ్ల బండ్లు కూడా ఒరిగిపోయి అందులో ప్రయాణించేవారు గాయాల పాలయ్యారు. అక్కడ ఇప్పుడు భగవంతుని అనుగ్రహం వలన ఎంతో నిర్భయంగా, శాంతికి నిలయంగా మారింది. విద్యుత్ దీపాలు, అందమయిన ఉద్యానవనాలు, ఇంకా ఎన్నో సౌకర్యాలు ఏర్పడ్డాయి. ఇక ఇప్పుడు ప్రత్యేకంగా ఆశ్రమానికి బస్సు సౌకర్యం కూడా ఏర్పడటం వలన ఆశ్రమవాసులకు, ఆశ్రమానికి వచ్చే అతిథులకు చాలా తేలికగా, సౌకర్యంగా ఉంది.

భౌతికమయిన విషయాల పట్ల ఆసక్తిని తగ్గించుకుని భగవంతునికి మరింతగా దగ్గరవ్వడానికి ప్రయత్నము చేద్దాము. ఎంతో విలువైన మానవజన్మ వచ్చినందుకు జీవిత గమ్యం చేరుకోవడానికి మనలోని జ్యోతి ఆరిపోకముందే ప్రయత్నం చేద్దాము.

మనసుకు ఏదో ఒక పని చెప్పండి. అపుడు చెడు ఆలోచనలు ప్రవేశించవు. ఖాళాగా వున్న మనస్సు చెడుకు కార్యస్థానం. మనసును ప్రతిక్షణం గమనించండి. నిరంతరం ఏదో ఒక పని–కుట్టడం, గిన్నెలు తోమడం, ఊడ్చడం, చిత్రలేఖనం, చదవడం, ధ్యానం, పూసలు లెక్కించడం, పెద్దలకు లేదా రోగులకు సేవ చేయడం, దైవకీర్తనలు ఆలాపించడం, ప్రార్థించడంలో నిమగ్నమవ్వండి. చెడుమాటలు మరియు వ్యర్థ ప్రసంగాలను నిరోధించండి. గీత, ఉపనిషత్తులు, యోగవాశిష్ఠంలో ఉన్నటువంటి దివ్యభావనలతో మనసును నింపండి. **–స్వామి శివానంద**

మట్టిని బాగా శుభ్రం చేయకుండా కుండలు తయారుచేయడం సాధ్యంకాదు. మట్టిలో రాళ్ళు, ఇసుక ఉంటే కుండ బీటలు వారుతుంది. అందుకే కుమ్మరి మొదట మట్టిని శుభ్రపరచుకుంటాడు. మనస్సు పరిశుద్ధమయ్యే పక్షంలో అమూల్యమయిన నిధిని పొందగలవు. అద్దంపై దుమ్ము పేరుకొని ఉంటే దాన్లో ముఖం చూసుకోలేం. చిత్తశుద్ధి లేనిదే స్వస్వరూపాన్ని దర్శించలేం.

**–శ్రీ రామకృష్ణ పరమహంస**

# ఆనంద రామాయణము

(గత సంచిక తరువాయి) **పరిష్కర్త : స్వామి సత్యాత్మానంద**

## 4వ సర్గ (వృందాశాప వృత్తాంతము)

**ఆనయ త్వం శుభా వల్లీర్మా శంకాం చ మునేః కురు ।**
**సోఽపి రామాజ్ఞయా గత్వా నివార్య వటుకాన్ క్షణాత్ ॥ 53**

**బలాత్కారేణ తా వల్లీర్ గృహిత్వా రామమాగతః ।**
**భరతం జీవయామాస విశల్యం కృత్య సానుజమ్ ॥ 54**

**తతః సముత్థితం దృష్ట్వా కైకేయీ భరతం ముదా ।**
**సంతోషం పరమం చక్రే కైకేయీ పితరం తదా ॥ 55**

**రాఘవం సా సమాలింగ్య భరతం పరిషస్వజే ।**
**తతో రాజాఽతి సంతుష్టః సమాలింగ్య రఘూత్తమ్ ॥ 56**

**హర్షాన్నానోత్సవాంస్తత్ర చకార గురుణా ద్విజైః ।**
**తతస్తే వటవః సర్వే హాహాకృత్య మునీశ్వరమ్ ॥ 57**

**వృత్తం నివేదయామాసుః సమాధివిరమే మునేః ।**
**స ముద్గలోఽపి తత్ఛ్రుత్వా విస్మయేనాబ్రవీద్వటూన్ ॥ 58**

**కో లక్ష్మణః కిమర్థం కస్యాజ్ఞయా సోఽహరద్ ద్రుమమ్ ।**
**విదిత్వా సకలం వృత్తమాగచ్ఛధ్వం తరాన్వితాః ॥ 59**

**తథేతి తే దశరథం గత్వా ప్రోచుస్త్వరాన్వితాః ।**
**కస్త్వం కిమర్థమానీతా వల్ల్యో లక్ష్మణహస్తతః ॥ 60**

**తాన్దృష్ట్వా క్రోధసంయుక్తాన్ రాజా చింతాతురోఽబ్రవీత్।**
**అహం దశరథో వల్ల్యో భరతార్థం సమాజ్ఞయా ॥ 61**

**ఆనీతా మునయే సర్వే బ్రువధ్వం నతిపూర్వకాః ।**
**అహమప్యాగమిష్యామి మునిం సాంత్వయితుం జవాత్ ॥ 62**

**తతస్తే మునయే సర్వం నృపనామాద్యవర్ణయన్ ।**
**శ్రుత్వా రామస్య పితరమ్ క్రోధం సంహృత్య వేగతః ॥ 63**

**దర్శనార్థం మతిం చక్రే తావద్దృష్టో నృపః పురః ।**
**బద్ధ్వా కరసంపుటం తం ప్రణమంతం నృపోత్తమమ్ ॥ 64**

**ప్రార్థయంతం సముత్థాప్య పూజయామాస సాదరమ్ ।**
**రామాద్యా నృపపుత్రాశ్చ కౌసల్యాద్యా నృపస్త్రియః ॥ 65**



**ప్రణమాథ మునిం స్తుత్వా తస్థుర్ముద్గలభార్యయా ।**
**సుమత్యా పూజితాః సర్వా రాజదారా విశేషతః ॥ 66**

**తతో దశరథః ప్రాహ మునింస్తుత్వా పునః పునః ।**
**మయాఽపరాధితం రాజ్ఞా క్షమ్యతాం తత్త్వయా మునే ॥ 67**

**మునిర్దశరథఁ ప్రాహ హ్యుపకారో మహాన్ కృతః ।**
**నోచేత్కథం దర్శనం మే ధ్యానస్థస్య సుతస్య తే ॥ 68**

**శ్రీరామస్య ససీతస్య నృవేషస్య హి మాయయా ।**
**ఇతి తస్య వచః శ్రుత్వా దృష్ట్వా తుష్టం మునీశ్వరమ్ ॥ 69**

అచ్చట ఆ ముద్గలముని సమాధినుండి బహిర్ముఖుడై బ్రహ్మచారుల నుండి జరిగిన వృత్తాంతమును విని, “ఎవరా లక్ష్మణుడు? ఎందుకు వీటిని హరించెను? శీఘ్రముగా పోయి తెలిసికొనిరండు,” అని బ్రహ్మచారులను పంపెను. వారు వచ్చి, దశరథునితో, ఆ సంగతి చెప్పగా, దశరథుడు ఆహా! తపోధనుల క్రోధమునకు చిక్కితిమి గదా యని చింతించుచూ, “మహానుభావులారా! నేను దశరథుడను, భరతుని కొరకు నా యాజ్ఞచే ఓషధులు తేబడినవి, ఈ సంగతిని నా వినతులతోడ మహర్షి సన్నిధికి తెలుపుడు. ఇదిగో వారిని సమాధాన పరచుటకు నేనును వచ్చుచున్నాను,” అని చెప్పి పంపెను. ఆ బ్రహ్మచారులు ఇచ్చటి వృత్తాంతమును తెలుసుకుని, కోపమును వదలి, రామదర్శనమునకు రాదలిచెను. అంతలో దశరథుడు ఎదురువచ్చి, చేతులు ముకుళించి నమస్కరించి ప్రార్థించుచుండగా, ముద్గలుడు సముచితముగా దశరథరాజును సత్కరించి, అట్లే నమస్కరించుచుండు శ్రీరామాదు లందరిని సముచిత మర్యాదలచే అనుగ్రహించెను. ముద్గలపత్నియగు సుమతిచే కౌసల్యాది స్త్రీలు విశేషముగా పూజింపబడిరి. అంత దశరథుడు, “స్వామీ! నేను అపరాధమును జేసితిని క్షమింప వేడుచున్నాను.” అని మాటమాటకు భయ భక్తి ప్రణామములచే ముద్గలమునిని ఆరాధించెను. అపుడు ముద్గలుడు, “మహారాజా! నాకు నీవు మహోపకారమును జేసితివి, అట్లుకాకున్న ఈ శ్రీసీతారామ దర్శనము నాకు లభించునా? ఇతడు మాయతోడ మానుషవేషము ధరించిన సాక్షాత్ ఆ మాధవుడే,” అనుచుండగా, శాంతుడైన దశరథుడు నమస్కారములతో మహర్షిని కొన్నిసంగతులను అడుగుటకు నిశ్చయించుకొనెను. (69)

**ఉవాచ నృపతిర్నత్వా కించిత్ప్రష్టుమనా మునిమ్ ।**
**జ్ఞాత్వా నృపస్య స మునిహృద్గతం ప్రష్టుకాముకమ్ ॥ 70**

ఏకాంతే తులసీఖండే నీత్వా తం నృపమేవ సః ।
పప్రచ్ఛ కిం తే వాంఛాఽస్తి వదస్వ కథ్యతే మయా ॥ 71

తమబ్రవీద్దశరథః శ్రీరామస్య హి భావి యత్ ।
హితాహితం సవిస్తారం జ్ఞాతుమిచ్ఛే మునీశ్వర ॥ 72

నృపస్య వచనం శ్రుత్వా రాజానంమునిరబ్రవీత్ ।
ముద్గల ఉవాచ
సాక్షాన్నారాయణో విష్ణుః సర్వవ్యాపీ జనార్దనః 73

భూభారహరణార్థాయ తవాపి వరదానతః ।
అవతీర్ణోఽస్తి త్వత్తో హి తవ పుణ్యమహోదయాత్ ॥ 74

అధర్మస్య వినాశం చ వృద్ధిం ధర్మస్య సాదరమ్ ।
నిర్దాళనం హి దుష్టానాం సజ్జనానాం చ పాలనమ్ ॥ 75

కరిష్యతి మహానేష తవ పుత్రో రఘూత్తమః ।
దశవర్షసహస్రాణి దశవర్ష శతానిచ ॥ 76

కరిష్యతి మహద్రాజ్యం గతే త్వయి దివం నృప ।
సప్తద్వీపపతిశ్చాయం భవిష్యతి నృపో మహాన్ ॥ 77

ద్వౌ తౌ భవిష్యతః పుత్రౌ చతస్రశ్చ స్నుషాస్తథా ।
చతుర్వింశతిపౌత్రాశ్చ పౌత్రస్తు ద్వాదశైవ హి ॥ 78

అసంఖ్యాతాః ప్రపౌత్రాద్యా భవిష్యంతి సుతస్య తే ।
కియద్దినైరయం వృందాశాపం భోక్తుం హి దండకే ॥ 79

గమిష్యతి తతః పశ్చాన్మహద్రాజ్యం కరిష్యతి ।
తత్తస్య వచనం శ్రుత్వా నృపః ప్రాహ మునిం పునః ॥ 80

**ముద్గలముని శ్రీరామవృత్తాంతమును దశరథునికి చెప్పుట.**

వెంటనే ముద్గలుడు అంతయు దర్శించి, దశరథరాజు ఏకాంత స్థలమునకు పిలిచికొనిపోయి, “దశరథరాజా! నీవు నా ద్వారా ఏయేవిషయాలను తెలిసికొన వలయునను కొనుచున్నావో అడుగుము,” అని సాదరముగా అనెను. అందుకు దశరథుడు, “స్వామీ! శ్రీరామునియొక్క భవిష్యత్ వృత్తాంతమును సవివరముగా మీద్వారా తెలిసికోగోరుచున్నాను,” అని చెప్పెను. అపుడు ముద్గలముని యిట్లనెను. “సర్వవ్యాపియైయుండు సాక్షాత్ శ్రీమన్నారాయణుడు నీకు వరమిచ్చినందు చేత, భూభారమును తగ్గించుటకు నీయొక్క మహాపుణ్యోదయమున నీకు జ్యేష్ఠపుత్రుడుగా



అవతరించియున్నాడు. ఇతడు లోకమున అధర్మమును అణచి, ధర్మమును రక్షించి, దుష్టులను శిక్షించి, సాధువులను రక్షించి, రఘువంశ శిరోమణియై, నీవు స్వర్గమునకు వెడలిన తరువాత పదునొకండువేల సంవత్సరములు మహారాజ్య పరిపాలనము జేయుచు, రారాజుగా వెలుగొందును. ఇతడు సప్తద్వీపాధిపతియై, చక్రవర్తియై వర్ధిల్లు చుండును. ఇతనికి ఇద్దరు కొడుకులును, నలుగురు కోడండ్రును, ఇరువది నాలుగు మంది మనుమలును, పండ్రెండుమంది మనుమరాండ్రును, లెక్కలేనంతమంది ముని మనుమలును పుట్టగలరు. కొన్ని దినములలో ఇతడు వృందా శాపమును అనుభవించుటకై దండకారణ్యమునకు పోవును. అటుమీద మహద్రాజ్యము ననుభవించుచుండును” అని చెప్పిన ముద్గల మహర్షి వాక్యములను వినిన రాజు తిరిగి మునితో ఇట్లనెను. (80).

ఒక గది చీకటిగా ఉన్నప్పుడు దానిలోకి వెలుతురు కావలసివస్తే నీకొకదీపం కావాలి గాని సూర్యుడు ఉదయిస్తే ఇక దీపంతో అవసరం ఏమీ ఉండదు. అప్పుడు వస్తువులను దీపం లేకనే చూడవచ్చు. కానీ సూర్యుడినే చూచేందుకు దీపం ఏదీ అవసరం లేదు. ఎందుకంటే, సూర్యుడు స్వయంప్రకాశం కలిగినవాడు గనుక. మనస్సు విషయంలోనూ ఇంతే! మనస్సు ప్రతిబింబితమైన కాంతి. అది వస్తు సముదాయాన్ని చూచేందుకు అవసరమే కాని హృదయాన్ని చూచేందుకు మనస్సును దానివైపుకు త్రిప్పితేనే చాలు. అప్పుడు మనస్సు తానై నశిస్తుంది. హృదయం (ఆత్మ) ప్రకాశిస్తుంది. **–భగవాన్ రమణమహర్షి**

నిరాకారుడి రూపాన్ని మీకళ్ళముందు వ్యక్తపరిచేవాడు, క్రతువులు, తంతులు లేకుండా సులభమైన మార్గం ఉపదేశించేవాడు, మీ తలుపులు మూసుకొని, ఊపిరిని బిగించి, ప్రపంచాన్ని త్యజించమని చెప్పనివాడు, ఎప్పుడు మీ మనస్సు ఇష్టపడుతుందో అప్పుడే పరమాత్మ అనుభూతిని కలిగించువాడు, నిత్యకృత్యాల మధ్యలో కూడ మీరు చలించకుండా ఉండడం నేర్పేవాడు, నిర్భయుడు, బ్రహ్మానందంలో నిత్యం మునిగి ఉండేవాడు. సర్వభోగాల మధ్యకూడా యోగాన్ని నిలుపుకుని ఉండేవాడు నిజమైన గురువు. **–సంత్ కబీర్**

ఆనందంగా, సంతోషంగా ఉన్న మనసు దైవప్రేరిత సలహాలను, ఆశీస్సులను వెంటనే గ్రహించగలుగుతుంది. ఎల్లప్పుడు ఉల్లాసంగా ఉండడానికి ప్రయత్నం చెయ్యి. ధ్యానంలో దైవప్రేరణతో వచ్చిన ఆనందాన్ని, సంతోషాన్ని నిరంతరం ఉంచుకుందుకు ప్రయత్నం చేయి. **–శ్రీ పరమహంస యోగానంద**

# ఏకజీవ వాదము - దృష్టి-సృష్టి వాదము

(జూన్ సంచిక తరువాయి) -స్వామి బోధాత్మానంద సరస్వతి

ప్రవచనం - 3

మనము ఏకజీవ వాదము మరియు దృష్టి-సృష్టి వాదమును గురించి చర్చిస్తున్నాము. జగత్ యొక్క మిథ్యాత్వమును తెలుసుకోవడమే దృష్టి-సృష్టి వాదము యొక్క లక్ష్యము. ఇది దృష్టి-సృష్టి వాదము ద్వారా సులభంగా సహాయపడింది. స్వప్నములో అనేక రకాల అనుభవాలున్నాయి. అనేక రకాల విషయాలున్నాయి. నా అనుభవం ఉన్నంతవరకు మాత్రమే ఆ విషయాలన్నీ ఉన్నాయి, ఒక్కసారి అనుభవం తొలగిపోయిన తరువాత విషయాలేవీ కొనసాగటం లేదు, అందువలన స్వప్నంలో దృష్టి-సృష్టి వాదము స్పష్టము. ప్రాతిభాసిక పదార్థముల విషయములో కూడా ఇదే వాస్తవం. మిథ్యాగా పరిగణించిన విషయాలు ఏవైతే ఉన్నాయో ఉదా: తాడు యందు పాము, ఆల్చిప్పయందు వెండి ఎడారిలో జలము ఇవన్నీ కూడా దృష్టి-సృష్టి వాదమునకు ఉదాహరణలు. ఆచార్యులు ఈ రకమైన ఆలోచనను సమకూర్చడం జరిగింది, అందువలన నేను ఈ జాగ్రత్ ప్రపంచం కూడా మిథ్యా అని అర్థం చేసుకోగలుగుతాను. దీనితో నేను బ్రహ్మ అనే జ్ఞాన నిష్ఠ ఏర్పడుతుంది. జగత్ మిథ్యాత్వం లేకుండా నేను బ్రహ్మ 'అహం బ్రహ్మ అస్మి' అనే విచారము పూర్తికాదు. వాస్తవానికి పంచకోశాల యందు అత్యంత తాదాత్మ్యము మరియు ప్రత్యక్ష ప్రమాణానికి మనం ఇస్తున్న సత్యత్వ బుద్ధి ఈ రెండింటి వలన జగత్ మిథ్యాత్వాన్ని గుర్తించడం/తెలుసుకోవడం కష్టమవుతుంది.

**ప్రశ్న:** ఇదే విషయాన్ని వాదించడానికి నేను ఒక అద్వైత వేదాంత గ్రంథమును చదువుతున్నాను అందులో దృష్టి-సృష్టి వాదమునకు సంబంధించిన చర్చ లేదు. అందులో నేను ఒక పంచకోశ వివేకమును చేయాలి అని చెప్పబడింది. అయిదు కోశములకంటే వేరుగా ఉంది. నేను ఆత్మ అనాత్మ వివేకము చేస్తాను, ఆత్మను ఈ అనాత్మ నుండి వేరు చేస్తున్నాను. ఈ రకంగా మనము చేస్తాము. అదే విధంగా అధ్యయనం కూడా చేస్తున్నాము. అందువలన నాకు ఆత్మ అనగా ఏమిటి అని తెలుసు. ఆత్మ అనగా సత్-చిత్- ఆనందస్వరూపము. మహావాక్యము విన్నాను. మహావాక్య 'తత్ త్వం అసి' అదే నీవు అయి ఉన్నావు. నీవే అది అనగా నీవే సృష్టి కర్తగా వ్యక్తమవుతున్న ఆ పరమాత్మవయి ఉన్నావు. "అవును, నేను అర్థం చేసుకున్నాను. నా ఉపాధిని అలాగే పరమాత్మ ఉపాధి అయిన జగత్తును తొలగించాను". జగత్ అనగా కేవలం కనిపించేదే కాదు, స్థూల, సూక్ష్మ, కారణ అన్నీ కలిపి జగత్ అంటున్నాము. నేను అర్థం చేసుకున్నాను. నేను ఆ ఉపాధిని



తొలగించాను. నేను ఆత్మ సచ్చిదానంద, పరమాత్మ బ్రహ్మ సత్యం, జ్ఞానం, అనంతం బ్రహ్మ, మేము ఒకటే. దృష్టి-సృష్టి వాదము నాకు ఎందుకు అవసరము?

ఎవరైతే అద్వైత వేదాంతము మరియు ఇతర శాస్త్రములను చేసారో వారికి ఇటువంటి ప్రశ్న ఉద్భవిస్తుంది. వారు ఏదైతే చెబుతున్నారో అది సత్యం అందులో ఎటువంటి సందేహం లేదు. 'జగత్ కారణ బ్రహ్మ నేను' అని చెప్పినప్పుడు నేను మొదట కార్య-కారణ వివేకము చేయాలి. బ్రహ్మ-కారణము, జగత్ కార్యము. ఒకవేళ జగత్ కార్యము అయితే కారణము కంటే వేరుగా స్వతంత్రంగా ఏర్పడటానికి సత్తా లేదు, అందువలన కార్యము మిథ్యా దీనిని నేను అర్థం చేసుకోగలగాలి. ఒకవేళ కార్యము మిథ్యా అయితే జీవుడికి, ఈశ్వరుడికి, జగత్తుకి మధ్య నేను చూస్తున్న భేదము కూడా మిథ్యా, మరోవిధంగా చెప్పాలంటే ఇద్దరు జీవుల మధ్య, రెండు పదార్థముల మధ్య, రెండు ప్రాపంచిక విషయాల మధ్య, జీవుడు మరియు ఈశ్వరుడి మధ్య, జగత్ మరియు ఈశ్వరుడి మధ్య మరియు ఇద్దరు జీవుల మధ్య భేదము ఇవన్నీ మిథ్యా, ఈ పంచభేదాలు కూడా మిథ్యా అని అర్థమవ్వాలి. నేను బ్రహ్మ అని చెప్పినప్పుడు దాని అర్థం నేను స్వప్న మరియు సుషుప్తికి ఏ విధంగా వివర్త ఉపాదాన కారణమో అదే విధంగా జాగ్రత్ ప్రపంచం యొక్క వివర్త ఉపాదాన కారణం కూడా. సర్వ వ్యష్టి నాకు తెలిసినవి, నాకు తెలియనవి అయినా, ప్రతీ అనుభవము నాకు తెలిసినది అయినా తెలియకపోయినా వాటన్నింటికి నేను వివర్త ఉపాదాన కారణం అని అహం బ్రహ్మాస్మి వాక్యమును ఈ విధంగా అర్థం చేసుకోవాలి.

ఈ ఆలోచనకు ముఖ్య ప్రతిబంధం - సాధారణంగా నాకు ఎటువంటి సమస్య లేదు. మనకున్నటువంటి ఒకే ఒక ప్రతిబంధం రాగద్వేషాలు. ఎక్కడైతే రాగద్వేషాలు ఉంటాయో అక్కడ వివర్త ఉపాదాన కారణం నేను, నాకు ఎవరైతే ఇష్టం ఉండదో, నచ్చని వస్తువుల యందు, నాకు ఇష్టం లేని ప్రదేశము. నాకు ఇష్టము లేని అనుభవములు వీటన్నింటికి నేను ఉపాదాన కారణం. నేను దీనిని అంగీకరించ గలగాలి. ఒకవేళ నేను బ్రహ్మ అని అర్థం చేసుకోవాలి అనుకుంటే, అదే సమయములో నాకు దేనియందు అయినా రాగము ఉన్నట్లయితే, ఆ రాగ నివృత్తి కోసం నేను ఆ నామరూపాలు కాదు మరియు పరిణామి ఉపాదానం కాదు అని అర్థం చేసుకోవాలి. నేనే విషయాలు, వ్యక్తులు, ప్రదేశాలు, అనుభవాలు అన్నిగా వ్యక్తమవుతున్నాయి. వాస్తవానికి ఇవేవీ నేను కాదు. ఏదైతే వ్యక్తమవుతుందో అది భ్రాంతి మాత్రమే, అభాస మాత్రం. అందువలన నాకు రాగము, ద్వేషము అనేవి

ఉండకూడదు. జగత్ మిథ్యాత్వ ఆలోచన అనేది రాగ ద్వేష నివృత్తిని కలిగించాలి. ఏదైతే వ్యక్తమవుతుందో దానికి నేను అధిష్ఠానం, సచ్చిదానంద, బ్రహ్మ, సత్యత్వం. ముందు జన్మలలో అనేక ఉపాసనలు చేసి ఉంటారు కనుక ఉత్తమ అధికారికి ఇది సులభంగా అర్థమవుతుంది. ఏదో కొన్ని వేదాంత గ్రంథాలు అధ్యయనం చేసి సాధన చతుష్టయం లేకుండా, ముందు జన్మలో కానీ, ఈ జన్మలో కానీ, అధికంగా ఉపాసనలు చేసి ఉండరో, వారికి ఇది అంత సులభంగా అర్థం కాదు. అటువంటి వారికి ఈ దృష్టి- సృష్టి వాదము ఉపయోగపడుతుంది. నేను వేదాంతంలో అధ్యయనం చేయనిది ఇక్కడ చెప్పడంలేదు. నేను వేదాంతంలో దీనినే అధ్యయనం చేసాను. కాకపోతే ఇప్పుడు నేను ఆ కోవలో ఆలోచన చేస్తున్నాను. ఆలోచనలో ఈ అభివృద్ధి అనేది ఏర్పడినప్పుడు ప్రపంచము యందు దృష్టి కానీ, వ్యామోహము కానీ తొలగిపోతాయి. వైరాగ్యము పెరిగే కొద్దీ ఉపరతి పెరుగుతుంది మరియు జ్ఞాన నిష్ఠ ఏర్పడుతుంది. నేను సహజంగా విస్తృతంగా ఆలోచించని దానిని దృష్టి-సృష్టి వాదము ఆలోచింపచేస్తుంది. సాధారణంగా అనేక గ్రంథాలలో జగత్ మిథ్యాత్వ కొన్ని వాక్యాలలో లేదా శ్లోకాలలో ఉంటుంది. కానీ ఈ ఆలోచన రోజంతా కూడా కొనసాగించడానికి అంత దృఢంగా ఉండదు. అందువలన మనము నేను బ్రహ్మ, నేను బ్రహ్మ, నేను బ్రహ్మ అని ఆలోచిస్తూనే ఉంటాము. కానీ అదే సమయములో కనిపిస్తున్న జగత్తుయందు సత్యత్వ బుద్ధిని కలిగి ఉంటున్నాము. ఈరకంగా జగత్ మిథ్యా అని సమర్థించడంలో ఈ విషయము యందు అనేక యుక్తి సహిత వివరణలున్నాయి కావున ఈ జ్ఞానం అనేది సహాయపడుతుంది.

**ప్రపంచ మిథ్యాత్వమును గురించి మరికొంత వివరణ:** మొదట తాడుయందు పాము అనే ఉదాహరణను తీసుకుందాము. తాడుయందు పామును ఎప్పుడైతే చూస్తానో, తాడుయందు పాము అంటే అక్కడ తాడు ఉంది దాని పైన పాము వచ్చి కూర్చుంది అని అనుకోవద్దు ఎందుకంటే అది ఆభాస మాత్రం. అధిష్ఠానము లేకుండా పాము ఏర్పడడానికి అవకాశం లేదు.

ఆభాసమనేది అధిష్ఠానము యందే ఏర్పడుతుంది కనుక తాడుయందు పాము ఉంది అని చెబుతున్నాము. వాస్తవానికి అధిష్ఠానమే భ్రాంతిగా వ్యక్తమవుతుంది. ఇలా ఎప్పుడైతే జరుగుతుందో అధిష్ఠానములో ఒక అంశము తెలుస్తుంది. అది సత్తు అంశం. మరొక అంశము విశేష అంశము, ఈ విశేష అంశము తెలియడం లేదు. అప్పుడు ఆ తాడును ఒకరు పాముగాను, మరొకరు భూ ఛిద్రముగాను, మరొకరు నీటిధారగాను, ఎండిపోయిన పూలమాలగాను, విరిగిపోయిన చెట్టు



కొమ్మగాను మొ..వాస్తవానికి దేనిలో మనం చెట్టుగా భావిస్తుంటాం. లేదా పామును చెట్టుకొమ్మగా భావించవచ్చు. ఇవన్నీ భ్రాంతికి ఉదాహరణలు. ఇందులో ప్రకాశించేది సాక్షి. ప్రమాత కాదు. తాడుయందు పామును ప్రకాశించేది సాక్షి అని, మొదటి ప్రవచనంలో మనము చర్చించామనుకుంటాను. ఇది సాక్షిభ్యావస్తు ద్వారా ప్రకాశించబడుతుంది. మరియు ప్రమాత/తెలుసుకునేవాడు సాక్షి కంటే వేరుగా ఉన్నాడు. ప్రమాత కేవలన అధిష్ఠాన అంశం తెలుసుకోగలుగుతుంది ఇది ఒక జ్ఞానం. సాక్షి భ్రాంతి అంశమును తెలుసుకోగలుగుతుంది అది రెండవ జ్ఞానం. ప్రమాత అంతఃకరణ వృత్తిని, సాక్షి అవిద్యా వృత్తిని ఉపయోగిస్తుంది. అది అవిద్యా వృత్తి ప్రమాత వృత్తి కాదు. ఎందుకనగా తాడు యందు పాము దర్శనం అనేది ప్రమా (యథార్థ జ్ఞానం) కాదు, అది భ్రాంతి మాత్రమే. అది భ్రాంతి కావున అది అవిద్యా వృత్తి ద్వారా మాత్రమే గుర్తించబడుతుంది. సాక్షి దానియొక్క జ్ఞాత, అవిద్యా వృత్తి అనేది ఆలోచన యొక్క పరిణామము అవుతుంది. ప్రమాత (అనుభవజ్ఞుడు) అధిష్టానము యొక్క సామాన్య అంశము అయిన 'ఉన్నది' (అస్తి) అనే దానిని తెలుసుకుంటాడు. అది ఉన్నది, తాడు ఉన్నది, ఉన్నది అనే అంశము ప్రమా వృత్తి ద్వారా తెలుస్తుంది. ఎందుకంటే అది ఉన్నది, ఉన్నది సత్యం. ఏమిటది? ఉన్నది అనే దానియొక్క సత్య వృత్తి మరియు మిథ్యా పాము ఈ రెండింటి మధ్య మిథునీ కరణం ఉంది. అన్యోన్య అధ్యాస అనేది ఉంది. సత్యానృతే మిథునీకృత్య. అంతఃకరణ ప్రమావృత్తి యొక్క ఇదం అంశ మరియు సర్ప అంశము యొక్క అవిద్యా వృత్తి రెండూ కలిసి 'ఇది సర్పము' అని చెబుతున్నాయి. అప్పుడు ప్రమాత నేను పామును చూసాను అని చెబుతుంది. ఒకవేళ ప్రమాత వాస్తవంగా పామును చూసినట్లయితే అది ప్రమా (వాస్తవ జ్ఞానం) అవుతుంది. ఒకవేళ అది ప్రమా అయితే అది అబాధిత అనగా ప్రతిషేధించడానికి వీలు లేనటువంటిది. ఇది ప్రమా యొక్క లక్షణము. ప్రమా యొక్క నిర్వచనము అబాధితమ అనగా ప్రతినిషేధించడానికి వీలులేనిది. కానీ తాడుయందు పాము ప్రతిషేధించబడుతుంది. అందువలన అది ప్రమా(యథార్థ జ్ఞానము) కాదు. అది బాధిత జ్ఞానము అందువలన అది భ్రమ. ఈ కలయిక జ్ఞానము భ్రాంతి జ్ఞానము. దృష్టి-సృష్టి వాదములో కూడా ఇదే సత్యం. అధిష్ఠాన బ్రహ్మ సత్తుగా నాకు తెలుసు, జ్ఞాన అంశం చిత్తు అని కూడా చెప్పవచ్చు. సత్తు, చిత్తు ఇవి తెలుసు. ఇందులోనే ఈ ప్రపంచం అంతా కూడా ఆభాసమవుతుంది. దృష్టి-సృష్టి వాదములో ఈ ఆభాసమును సాక్షి గుర్తిస్తుంది.

**(సశేషం)**

# సర్వ వేదాంత సిద్ధాంత సారసంగ్రహం

**॥ఓం॥**

**సర్వ వేదాన్తసిద్ధానత్తసారసఙ్గ్రహః**
**శ్రీమత్పూజ్యభగవత్పాదశఙ్కరాచార్యవిచరితః**
**శఙ్కరప్రసాదినీ టీకా సహితః (పూజ్యశ్రీ బోధాత్మానంద సరస్వతి స్వామి)**

**అఖణ్డం సచ్చిదానన్దమవాఙ్మనసగోచరమ్।**
**ఆత్మానమఖిలాధారమాశ్రయేఽభీష్టసిద్ధయే ॥2॥**

ఇష్టప్రాప్తి కోసం అఖండము, సచ్చిదానందము, వాక్కు మనస్సు ద్వారా తెలియనది, సృష్టికి ఆధారమైనది అయిన ఆత్మను ఆశ్రయిస్తున్నాను.

**అఖణ్డం పరిపూర్ణం సచ్చిదానన్దం సదబాధ్యమేకమేవాద్వితీయం చిదవిపరిలుప్తజ్ఞానం కూటస్థమానన్దం బిమ్బభూతమ్ "ఏతస్యైవానన్దస్యాన్యాని భూతాని మాత్రాముపజీవన్తి" ఇత్యాది – శృతిసిద్ధమ్।**

అఖండం అనగా పరిపూర్ణము, సచ్చిదానందం – సత్ అనగా దేని ద్వారానూ ప్రతిషేధించడానికి వీలులేనిది, కేవలం ఏకము, అద్వితీయము, చిత్ అనగా జ్ఞానము యొక్క అభావము లేకపోవడము. మార్పులేనటువంటిది. ఆనందం అనగా బింబభూతం అనగా ప్రతిబింబం కానిది. "ఈ ఆనందము యొక్క అంశను మాత్రమే ఇతర ప్రాణులు ఆశ్రయించి జీవిస్తున్నారు" అని శృతి ప్రతిపాదనం.

**అవాఙ్మనసగోచరం వాక్ చ మనశ్చ వాఙ్మనసే (పా.సూ.5.4.77) తయోర్గోచరం విషయం వాఙ్మనసగోచరం న వాఙ్మనసగోచరమ వాఙ్మనసగోచరం "యతో వాచో నివర్తన్తే అప్రాప్య మనసా సహ", "న తత్ర చక్షుర్గచ్ఛతి న వాగ్గచ్ఛతి నో మన" ఇత్యాది–శ్రుతిభ్యః।**

వాక్కు మరియు మనస్సు వాఙ్మనస్సులు, వాటి ద్వారా తెలుసుకోగలిగేది వాఙ్మన సగోచరం, వాటి ద్వారా తెలియనిది అవాఙ్మనసగోచరం. "వాక్కు మరియు మనసు ఆత్మని పొందలేక/తెలుసుకోలేక వెనుదిరిగాయి" "ఆత్మను నేత్రముల ద్వారాకాని, వాక్కు ద్వారా కాని, మనసు ద్వారా కాని తెలుసుకోలేము" అని మొదలైన శ్రుతులు తెలియజేస్తున్నాయి.

**అఖిలాధారమఖిలానాం భూతానాం సర్వప్రాణినామాధారమధిష్ఠానమాత్మానం "యచ్చాప్నోతి యదాదత్తే యచ్చాత్తి విషయానిహ। యచ్చాస్య సన్తతో భావస్తస్మాదాత్మేతి కీర్త్యతే॥ ఇతి లిఙ్గపురాణవచనాత్।**

సర్వజీవులకు, సర్వప్రాణులకు ఆధారము అధిష్ఠానము అయినది ఆత్మ. "ఈ



ఆత్మ జగత్ అంతా వ్యాపించి ఉంది, ఈ జగత్ యొక్క సంహారానికి లేదా లయకు ఆశ్రయమైనది. అనగా ఈ జగత్‌కు ఉపాదానకారణం ఆత్మ. చైతన్య స్వరూపమైన ఆత్మ అభాసరూపములో విషయాలను అనుభవించడానికి ఉపలబ్ధం అవుతుంది మరియు కల్పిత జగత్‌కు అధిష్ఠానము ఆత్మ. లింగ.పు. – 1.70.96

**అభీష్టసిద్ధయేఽభిలషితస్యేష్టస్య ప్రాప్త్యర్థమాశ్రయే శరణం గచ్ఛామి।**

అభీష్ఠసిద్ధి అనగా ఇష్ట ప్రాప్తి, దాని కోసం ఆశ్రయమును కోరుతున్నాను–శరణు పొందుతున్నాను.

**ఆత్మానమితి శబ్దేన స్థూలసూక్ష్మకారణ శరీర వినిర్ముక్తం ప్రత్యక్చైతన్య ముచ్యతే। అఖణ్డం సచ్చిదానన్దమితి శబ్దద్వయేన బ్రహ్మ, తయోః సామానాధికరణ్యాద్బ్రహ్మా త్మైక్యప్రకరణ ప్రతిపాద్యో విషయః సూచితః । అథవా స్వస్యావేద్యత్వేసత్యపరోక్ష వ్యవహారయోగ్యత్వం భూమత్వఞ్చ జ్ఞాపనాయ సాహఙ్కారస్య జగతో మిథ్యాత్వం జ్ఞాపనాయ చాశ్రయే । అహఙ్కరస్య మిథ్యాత్వే సిద్ధేఽన్తప్రజ్ఞాదేర్మిథ్యాత్వమపి సిద్ధ్యతి శబ్దాదీనాం ప్రమేయాణాఞ్చ । తదేవ ముముక్షూణామభీష్టసిద్ధిః ।**

ఆత్మానం అనే శబ్దం ద్వారా స్థూల సూక్ష్మకారణ శరీరముల కంటే వేరుగా/అతీతముగా ఉన్న ప్రత్యక్ చైతన్యమును తెలియజేస్తున్నారు. అఖండం మరియు సచ్చిదానందం ఈ రెండు శబ్దముల ద్వారా బ్రహ్మను తెలియజేస్తున్నారు. ఈ రెండు సమాన అధికరణములో ఉన్నందున దీని ద్వారా బ్రహ్మ ఆత్మ ఒకటే అనే ప్రకరణ గ్రంథము యొక్క ప్రతిపాద్యమును అనగా విషయమును సూచిస్తున్నారు. లేదా ఆత్మ అవేద్యము అనగా దేని ద్వారా తెలుసుకోలేనిది, అపరోక్ష వ్యవహార యోగ్యము కలిగినది అనగా స్వయం ప్రకాశము చైతన్య స్వరూపము మరియు భూమత్వం అనగా అనంత ఆనంద స్వరూపం అనే జ్ఞానమును పొందడం కోసం, అహంకారముతో పాటు జగత్ మిథ్యా అనే జ్ఞానమును పొందడం కోసం ఆత్మను ఆశ్రయిస్తున్నాను. అహంకారం మిథ్యా అని అర్థం చేసుకుంటే అంతః ప్రజ్ఞాది కూడా మిథ్యా అని అర్థమవుతుంది. శబ్దాలు, ప్రమేయాలు అనగా విషయాలు కూడా మిథ్యయే. ఈ జ్ఞానమునే ముముక్షువులు పొందాలనుకుంటారు.

**కిఞ్చ నిర్విఘ్న పరిసమాప్త్యర్థం గణనాయకం నమస్కరోతి। యదాలమ్బ ఇతి**

ఇంకా, ఎటువంటి శేషము లేకుండా విఘ్నాలు తొలగిపోవడం కోసం గణ నాయకుడికి నమస్కరిస్తున్నారు.

**యదాలమ్బోదరం హన్తి సతాం ప్రత్యూహసమ్భవమ్**
**తదాలమ్బే దయాలమ్బం లమ్బోదరపదామ్బుజమ్ ॥3॥**

ఎవరిని ఆశ్రయముగా తీసుకోవడం వలన సత్పురుషుల యొక్క ప్రతిబంధాలు తొలగిపోతాయో పద్మములవంటి పాదములు కలిగిన ఆ లంబోదరుడిని ఆశ్రయిస్తున్నాను.

**యదాలమ్బో యస్య గౌరీపుత్రవినాయకస్య పదామ్బుజస్యాలమ్బ ఆశ్రయః సతాం సత్పురుషాణాం సన్మార్గాణాం ప్రత్యూహసమ్భవం ప్రత్యూహోద్విఘ్నోత్పమ్భవో యస్య స ప్రత్యూహసమ్భవో దరో భయం (తమ్) దరంహన్తి నాశయతి। దయాలమ్బం దయానామాలమ్బం కరుణానిధిం సాక్షాద్బ్రహ్మస్వరూపం "త్వం ప్రత్యక్షం బ్రహ్మాసి" ఇతి శ్రుతత్వాత్। తల్లమ్బోదరపదామ్బుజమహమాలమ్బే శరణగాతో భవామి। లమ్బోదరపదామ్బుజమ్, లమ్బోదరస్య పదం లమ్బోదరపదం తదేవామ్బుజం లమ్బోదరపదామ్బుజమతి।**

సత్పురుషులకు విఘ్నముల ద్వారా కలిగేటుటువంటి భయమును నశింపజేసే పద్మములవంటి పాదములు కలిగిన ఆ గౌరీపుత్రవినాయకుడిని ఆశ్రయిస్తున్నాను. దయామయులు కరుణనే నిధిగా కలిగిన సాక్షాత్ బ్రహ్మ స్వరూపులు "నీవు సాక్షాత్తు బ్రహ్మ అయి ఉన్నావు" అని శృతిమాత తెలియజేస్తుంది. లంబోదరపదాంబుజం – లంబోదరుడి యొక్క పదం లంబోదర పదం అదే అంబుజం అనగా నీటినుండి పుట్టినది పద్మము. అనగా పద్మములవంటి పాదములు కలిగిన ఆ విఘ్నేశ్వరుడిని నేను ఆశ్రయముగా పొంది శరణు కోరుతున్నాను.

**"ఏకాత్మప్రత్యయసారం ప్రపఞ్చోపశమం శాన్తం శివమద్వైతమ్" ఇతి శ్రుత్వా బ్రహ్మసాక్షాత్కృతానన్దం గురుం నమస్కరోత్యాచార్యవర్యః ప్రాతఃస్మరణీయః।**

ఆచార్యవర్యులు ప్రాతఃస్మరణీయులు బ్రహ్మసాక్షాత్కారులై ఆనంద స్వరూపులైన గురువుకి "తురీయమును పొందడానికి ప్రమాణము ఒకే ఒక ఆత్మ ప్రత్యయము అందువలన తురీయము ఏకాత్మప్రత్యయసారము లేదా జాగ్రదాది స్థానాలలో వ్యభిచారము లేనిది, ఇది ఆత్మ అనే ఏ ఒకే ఒక ప్రత్యయము గలదో దానిచే అనుసరించదగినది. ప్రపంచోపశమం అనగా జాగ్రదాది స్థానధర్మం లేదు. శాంతం అనగా రాగద్వేశషాదిరహితం అవిక్రియం. కూటస్థం. శివం అనగా మంగళమ్ పరిశుద్ధం, పరమానందబోధరూపం. అద్వైతం అనగా భేద వికల్ప రహితం", (మా.ఉ –7) అనే శృతి ద్వారా నమస్కరిస్తున్నాను.

**అర్థతోఽప్యద్వయానన్దమతీతద్వైలక్షణమ్ ।**
**ఆత్మారామమహం వన్దే శ్రీగురుం శివవిగ్రహమ్ ॥4॥**

అద్వయము అయిన ఆనందము, ద్వైతానికి అతీతమైన లక్షణమును కలిగి



వున్నది, ఆత్మారామము, శివ స్వరూపము అయిన పరమ గురువుకు కేవలం శబ్ద రూపములోనే కాకుండా అర్థముతో సహా నేను నమస్కరిస్తున్నాను.

అర్థత ఇది నతు కేవలం శబ్దతోఽపిత్వర్థతోఽపి స్వరూపత ఇత్యర్థః।
అద్వయానన్దమద్వయశ్చా సావానన్దశ్చాద్వయానన్దస్తమ్ ।
యస్మిన్ బ్రహ్మణి ద్వైతస్య గన్ధమాత్రమపి నాస్తి "న నిరోధో న చోత్పత్తిర్న బద్ధో న చ సాధకః।
న ముముక్షుర్న వై ముక్త ఇత్యేషా పరమార్థతా॥, "ఏకమేవాద్వితీయమ్", "సత్యం జ్ఞానమనన్తమ్", "అపూర్వ మన పరమ బాహ్యమ్", "స బాహ్యాభ్యన్తరో హ్యజః", "నాయం కుతశ్చిన్న బభూవ కశ్చిత్" ఇత్యాది–శ్రుతిశతేభ్యో యదద్వయం బ్రహ్మ నిరూపితం తత్సాక్షాత్కృం యేన సోఽద్వయానన్దః తమతీతద్వైతలక్షణమతీతాని నిర్గతాని ద్వైతస్య లక్షణాని యస్మాత్తమతీతద్వైతలక్షణం కార్యకారణవిలక్షణ మిత్యర్థః।
ఆత్మారామమాత్మని రమణం యస్య స ఆత్మారామస్తం శ్రీగురుం శ్రియా సహ షడైశ్వర్యసమ్పన్నం గురుం శివవిగ్రహం శివో విగ్రహః స్వరూపం యస్య స తమహం వన్ద ఇతి।

**అద్వయము:** అనగా కేవలం శబ్దముద్వారానే కాకుండా, అర్థముతో పాటు అనగా స్వరూపముతో పాటు అని అర్థం. అద్వయానందం అనగా అద్వయమే ఆనందము. ఏ బ్రహ్మలో అయితే ద్వైతము గంధమాత్రము కూడా లేదో "పారమార్థిక దృష్ట్యా ఉత్పత్తి లేదు నాశనము లేదు. బంధము లేదు, సాధకుడు లేదు, ముముక్షువు లేదు, ముక్తి లేదు" (అమృత బిందు. ఉ–10), "ఉన్నది ఒకటే అది అద్వితీయము" (ఛాం.ఉ–6.2.1.), "సత్యం జ్ఞానమనన్తమ్" (తై.ఉ–2.1), "కారణము లేదు, కార్యము లేదు మధ్యలో మరొక జాతి లేదు" (బృ.ఉ–2.5.19) "లోపల బయట ఉన్నటువంటిది. జన్మ జరావ్యాధి అనే వికారాలు లేనిది. (ము.ఉ–2.1.2), "కార్య కారణ విలక్షణమైనది" మొదలైన వందల శ్రుతుల ద్వారా ఏ బ్రహ్మ అద్వయం అని నిరూపించబడిందో, ఎవరికి ఈ బ్రహ్మ సాక్షాత్కారం అయినదో ఆ అద్వయా నందులకు, ఎవరి నుండి అయితే ద్వైతము యొక్క లక్షణాలు నిశ్శేషముగా తొలగి పోయాయో ఆ అతీతద్వైతలక్షణులకు, అనగా కార్యము మరియు కారణము లేకుండా రెండింటికీ అతీతంగా ఉన్నటువంటి వారికి, ఆత్మయందే ఎవరైతే రమిస్తారో ఆ ఆత్మారాముడికి, శ్రియము తో సహా షడైశ్వర్యములు సంపన్నముగా కలిగిన పరమ గురువుకు, శివమునే విగ్రహము స్వరూపముగా కలిగిన ఆ శివ విగ్రహమునకు నేను నమస్కరిస్తున్నాను.

**(సశేషం)**

## దక్షిణామూర్తి స్తోత్రం

# మానసోల్లాసం

రచన: దక్షిణామూర్తి స్తోత్రం - భగవత్పాదులు శ్రీ ఆది శంకరాచార్యులు
మానసోల్లాసము-శ్రీ సురేశ్వరాచార్యులు, టీకా - శ్రీ రామతీర్థగారు,
(గత సంచిక తరువాయి) ఆంగ్ల మూలం - పూజ్య స్వామి బోధాత్మానంద గారు.

ఆత్మయొక్క స్వరూపము అత్యంత అంతర్గతము. సర్వమునకు సాక్షిగా ఉన్నటువంటిది. అహంకారమునకు కూడా సాక్షీ, ఈ సాక్షిని తెలుసుకోవడము, బాహ్య పదార్థములతో ఉన్న ఏకత్వమును వేరు చేసి నన్ను నేను బ్రహ్మగా గుర్తించడమే ఆత్మలాభం. దృశ్యవస్తువులన్నీ నాకంటే వేరుగా ఉన్నాయి. "ఆత్మలాభాన్న పరం విద్యతే" (ఆపస్తంభ సూత్రం-1.22.2) ఈ ఆత్మ లాభముకంటే ఉత్కృష్టమైన లాభము మరొకటి లేదని మునులకు తెలుసు అని స్మృతులు తెలియజేస్తున్నాయి. (ముని: మననశీల పరమహంస సంన్యాసి అనగా ఎవరైతే దీని కోసమే అన్నింటినీ వదిలిపెట్టి ఈ మార్గములో నడిచేవారు, ఆత్మకంటే ఈ ప్రపంచములో ఏదీ విలువైనది కాదు అని అర్థం చేసుకున్నవారు).

**వ్యక్తి:** స్వామీజీ నాకు ఆత్మను తెలుసుకోవాలనుంది ఏం చేయాలి?

**బోధాత్మానంద స్వామీజీ :** భగవంతుడి అనుగ్రహం వలన నీకు వివాహం కాలేదు. తల్లి, తండ్రి చనిపోయారు. బాధ్యతలేమీ లేవు కాబట్టి మొదటగా నీవు ఉద్యోగమును, అన్నిటినీ వదిలెయ్యాలి.

స్వామీజీ సలహాను అనుసరించి అతను అన్నింటినీ వదిలిపెట్టి ఉత్తరకాశీలో స్థిరపడ్డాడు. ఎప్పుడైతే మనం అన్నింటినీ వదిలిపెట్టగలమో అప్పుడు ఆత్మలాభము కంటే మించిన లాభము మరొకటి లేదని అర్థమవుతుంది. అందువలన అజ్ఞానమును అజ్ఞానకార్యమును తొలగించి బ్రహ్మస్వరూపములో ఉండడమే ప్రయోజనం. "ప్రారబ్ధంత్విహ భుజ్యతాం అథ పరబ్రహ్మాత్మనా స్థీయతాం" (సాధన పంచకం) ప్రారబ్ధమును అనుభవిస్తూనే బ్రహ్మస్థితిలో ఉండు. "బ్రహ్మ వేదబ్రహ్మైవ భవతి" (ముండక-3.2.9) బ్రహ్మను తెలుసుకున్నవారు బ్రహ్మమే అయి ఉన్నారు. ఇది శాస్త్ర సిద్ధం,

**సామానాధికరణ్యం:** 1.భిన్నప్రవృత్తినిమత్తానాం ఏకవిభక్తికానాం శబ్దానాం ఏకస్మిన్నర్థే ప్రవృత్తిః,

భిన్నప్రవత్తులను నిమిత్తముగా కలిగి ఉండి, ఒకే విభక్తి కలిగి ఉన్న శబ్దాలు మరియు వాటియొక్క ప్రవృత్తి ఒకే అర్థంలో ఉండడం సామానాధికరణ్యం.

**ప్రవృత్తి నిమిత్తములు:** 1.జాతి 2.గుణము 3.క్రియ 4.రూఢి 5.సంబంధము



**సామానాధికరణ్యములు నాలుగు**: 1.ముఖ్య సామానాధికరణ్యము 2.బాధ సామానాధికరణ్యము 3.విశేషణ విశేష్య సామానాధికరణ్యము 4.అధ్యాస సామానాధికరణ్యము.

అనుబంధములో భాగముగా ఇప్పుడు విషయాన్ని తెలియజేస్తున్నారు. సామానాధికరణ్యము వలన ఆత్మ, పరమేశ్వరుడు ఒకటే అని తెలిపేది విషయం. ఒకదాని ప్రవృత్తి నిమిత్తము అవస్థాత్రయమును కలిగి ఉండడం అదే జీవుడు, పరమేశ్వరుడు జగత్ కారణం. జగత్-కారణ బ్రహ్మను మూడు అవస్థలను అనుభవిస్తున్నటువంటి జీవుడి యొక్క చైతన్యముగా ఇక్కడ వ్యక్తం చేసారు.

ఉదా:"శుక్లః పటః" తెల్ల వస్త్రం. తెలుపు మరియు వస్త్రం రెండూ సమాన అధికరణంలో ఉన్నాయి. ఎందుకనగా ఈ రెండు వేరు వేరు ప్రవృత్తి నిమిత్తములను కలిగిఉన్నాయి. ఒకటి గుణమును ప్రవృత్తి నిమిత్తముగా కలిగి ఉంది అదే శుక్లత్వము, మరొకటి ద్రవ్యమును ప్రవృత్తి నిమిత్తముగా కలిగిఉంది అది పటత్వము. ఒకే విభక్తిని కలిగి ఉన్నాయి. ఒకదాని నుండి మరొకటి వేరు చేయడానికి అవకాశం లేదు. శబ్దం విషయానికొస్తే, అది విభిన్న స్థలాల నుండి ఉద్భవించినా ఒక్కటిలోనే కలిసిపోతుంది. ఈ శ్లోకములో విషయము, ప్రయోజనము రెండింటిని తెలియజేశారు. ఈ ప్రకారముగా శాస్త్రము యొక్క విషయ స్వరూపమును, ప్రయోజన స్వరూపమును నిర్దేశించి, ఈ గ్రంథము ఎందుకు ప్రకరణ గ్రంథముగా నిర్ణయించబడినది అనే దానిని స్పష్టపరుస్తున్నారు.

**స్వేచ్ఛయా సృష్టమావిశ్య విశ్వం యో మనసి స్థితః ।**
**స్తోత్రేన స్తూయతేఽ నేన స ఏవ పరమేశ్వరః ॥3॥**

యః= ఎవరైతే, మనసి=మనస్సులో, స్థితః=ఉన్నది, స్వేచ్ఛయా= తన సంకల్పము చేత, సృష్టం=సృష్టించి, విశ్వం=విశ్వమును, ఆవిశ్య=ప్రవేశించి, అనేన స్తోత్రేన= ఏ స్తోత్రము ద్వారానైతే, స్తూయతే= స్తుతించబడుతున్నాడో, సః=అతను, ఏవ=మాత్రమే, పరమేశ్వరః=పరమేశ్వరుడు.

అపరోక్షము, తెలిసినది, నేను మనస్సులో అనుభవిస్తున్నది ఏదైతే ఉందో, ఎవరైతే తన సంకల్పముతో విశ్వమును సృష్టించి, ప్రవేశము చేస్తున్నారో ఆ పరమేశ్వరుడు మాత్రమే ఈ స్తోత్రము ద్వారా స్తుతించబడుతున్నాడు. ఈ స్తోత్రములో జీవుడుగాను, అనుభవజ్ఞుడు గాను వ్యక్తమైన పరమాత్మ స్తుతించబడుతున్నాడు.

స్వేచ్ఛ అనగా స్వమాయాశక్తి (అజోఽ పి సన్నవ్యయాత్మా భూతానామీశ్వరోఽ పి సన్ ప్రకృతిం స్వామధిష్ఠాయ సంభవామి ఆత్మ మాయయా). ఆ మాయాశక్తి ద్వారా వివరముగా చిదాత్మ ఈ విశ్వమును సృష్టించి, విశ్వము అయిన స్థూలము మరియు సూక్ష్మము లేదా పంచీకృతము మరియు అపన్చీకృతము లేదా మూర్తము

(పృథివీ, జలము, అగ్ని యొక్క మార్పులు) మరియు అమూర్తము (వాయువు, ఆకాశము యొక్క మార్పులు), క్రమముగా సమిష్టి రూపములో, వ్యష్టి రూపములో ప్రవేశించి పరమాత్మ అంతఃకరణ పరిణామమైన మనసులోకి ప్రవేశించి విశేష రూపములో వ్యక్తమవుతున్నాడు. నీటితో నిండి ఉన్న కుండలో ప్రతిబింబము రూపములో సూర్యుడు ప్రవేశించినప్పుడు ఆ ప్రతిబింబిత జలం గోడ మొ. వాటిని ప్రకాశింపచేస్తుంది. పరమాత్మ అంతటా ఉన్నాడు కానీ అంతఃకరణలో మాత్రమే లభ్యమవుతున్నాడు. సామాన్యరూపములో పరమాత్మ అంతటా సత్తుగా లభ్యమవుతున్నాడు. మనసులో చైతన్య రూపముగా లభ్యమవుతున్నాడు. పరమాత్మ యొక్క స్వరూపం సత్తా మరియు స్ఫురణము. ఆ పరమాత్మ ఈ స్తోత్రము ద్వారా స్తుతించబడుతున్నాడు.

**స్తుతి:** పరమాత్మ యందు ఆరోపితమైన ఈ జగత్‌ను ప్రతిషేధిస్తూ, ఆ పరమాత్మ యొక్క స్వరూపము చైతన్యము, ఏకరసము మరియు నా కంటే వేరుగా లేదు (ప్రత్యగభిన్నతయా) అని ప్రతిపాదించడమే స్తుతి. ఈ స్తుతి కేవలం పరమాత్మ చైతన్యము అని ప్రతిపాదించడంలేదు. ఈ జగత్ అనేదే లేదు మరియు ఆ పరమాత్మ నాకంటే వేరుగా లేడు అనే ప్రతిపాదనం చేస్తుంది. శాస్త్రము జీవుడు, జగత్తు, ఈశ్వరుడి గురించి చర్చిస్తుంది. ఇక్కడ పరమాత్మ జగత్తు కంటే వేరుగా ఉన్నాడని, మరియు జీవుడికంటే వేరుగా లేడని ప్రతిపాదిస్తున్నారు. జగత్తుకు సంబంధించిన వివరణ విస్తారంగా లేదు, కానీ పరమాత్మ యందు సృష్టి అనేదే లేదు అని వివరించారు. జీవుడి యొక్క సమస్యలను గురించి కానీ, జీవుడు ఎటువంటి కర్మలు చేయాలి, ఏ ఉపాసన చేయాలి అనేవి వివరించలేదు. సూటిగా ఈ జీవుడే ఆ పరమాత్మ అని వివరిస్తున్నారు.

సృష్టి క్రమము యొక్క వివరణలో సమిష్టి, వ్యష్టి క్రియలు చాలా సహాయ పడుతుంది. ఎందుకనగా ఈ ప్రక్రియ ఉపదేశము యొక్క సరైన పునాదిని నిర్మిస్తుంది. ఎవరైతే అధ్యారోప మరియు అపవాదమును అర్థం చేసుకున్నారో వారికి ఈ క్రమము అవసరం లేదు. అప్పుడు ఏకజీవము మాత్రమే, సృష్టి అనేది ఏకకాలంలో జరుగుతుంది. స్వప్నంలోలాగా ఒకే జీవుడు విశ్వమంతా సృష్టిస్తాడు.

ప్రకరణగ్రంథములో అంశమైన ఏకదేశ సంబద్ధత్వమును అనగా శాస్త్రము యొక్క విషయమే ఈ గ్రంథముయొక్క విషయముగా వివరించి, తరువాతి శ్లోకములో శాస్త్ర కార్యాన్తరే స్థితం అనే అంశమును అనగా శాస్త్రములో చెప్పిన విషయమును మరొక పద్ధతిలో వివరిస్తూ అధికారిని తెలియజేస్తున్నారు.

నాలుగవ శ్లోకం నుండి ఏడవ శ్లోకం వరకు శిష్యుడు ప్రశ్నలు అడుగుతున్నాడు.

**అస్తి ప్రకాశత ఇతి వ్యవహారః ప్రవర్తతే ।**



**తచ్చాస్తిత్వం ప్రకాశత్వం కస్మిన్నర్థే ప్రతిష్ఠితం ॥4॥**

అస్తి=ఉన్నది, ప్రకాశతే=తెలుస్తుంది, ఇతి వ్యవహారః=వ్యవహారము, ప్రవర్తతే=జరుగుతుంది, తత్=అది, చ=మరియు, అస్తిత్వం=అస్తిత్వం, ప్రకాశత్వం=ప్రకాశత్వం కస్మిన్‌అర్థే=దేనికి చెంది, ప్రతిష్ఠితం=ఉన్నాయి.

అన్ని వ్యవహారాలు "ఉన్నది" మరియు "తెలుస్తున్నది" ఈ రెండింటిపైన ఆధారపడి కొనసాగుతున్నాయి. ఈ "ఉన్నది" మరియు "తెలుస్తున్నది" అనేవి దేనికి చెంది ఉన్నాయి?

అన్ని వ్యవహారాలు "ఉన్నది" మరియు "తెలుస్తున్నది" ఈ రెండింటి పైన ఆధారపడి కొనసాగుతున్నాయి. ఏదైనా "ఉన్నది" అంటే అది తప్పకుండా "తెలియాలి" ప్రపంచంలో ఎక్కడో ఏదో ఒక వస్తువు ఉన్నది, మనకు తెలియదు, మనం దానితో వ్యవహారం చేయడం లేదు. ఏదైనా "తెలిసింది" అంటే అది "లేదు" అని చెప్పలేము. కల్పితమైన వస్తువు అయినా "ఉన్నది" అంటే అది తెలియాలి. అన్ని వ్యవహారాలు "ఉండడం" "తెలియడం" లను కలిగి ఉండాలి. అప్పుడే మనం దాని గురించి చర్చిస్తాము, లేదంటే చర్చించము. మొదట దానికొక పేరు (అభిజ్ఞ) ఉంటుంది, దానిని ఏదో ఒక విధంగా సూచిస్తాము (అభివదనం) అనగా అది అక్కడ పెట్టు అని లేదా ఇంట్లో ఏదైనా వేయండి అని ఈ రకంగా సూచించడమే అభివదనం, దానిని తీసుకోవడం వదిలిపెట్టడం (హనోపాదం), దాని ద్వారా ఏదో ఒక క్రియని పూర్తి చేయడం (అర్థక్రియాకారిత్వం) మొదలైన వాటి ద్వారా వ్యవహారమనేది కొన సాగుతుంది.

వ్యవహారము నాలుగు రకాలు: 1. అభిజ్ఞ (నామము) 2. హనోపాదానం (తీసుకోవడం, ఇవ్వడం) 3. అర్థక్రియాకారిత్వం (వస్తువును వినియోగించుకునే అవకాశం ఉండడం) 4. అభివదనం (వస్తువును సూచించడం)

**అధికారి:** పూర్వ జన్మలలో చేసిన అనేక పుణ్యకర్మల ఫలితాలు సిద్ధంగా ఉండి, వివేకము, వైరాగ్యము, శమాది గుణములు కలిగినవారు మరియు వస్తువులు, పదార్థములు వ్యవహారము చేస్తున్నప్పుడు లేదా అనుభవిస్తున్నప్పుడు మాత్రమే ఉన్నాయి అని ఆలోచించేవారు అధికారులు. సహజంగా తీవ్ర దుఃఖముతో ఉన్నవారు అధికారులు అనుకుంటాము, కానీ అన్ని భోగాలు ఉండి కూడా వాటిని అనుభవించకుండా పరమాత్మ తత్త్వమును విచారణ చేసేవారు నిజమైన అధికారులు. ఎవరైతే తీవ్రదుఃఖంతో ఉండి పరమాత్మ తత్త్వమును తెలుసుకోవాలి అనుకుంటున్నారో వారు భోగాలను అనుభవించే అవకాశం రాగానే పరమాత్మ తత్త్వమును వదిలిపెట్టి భోగాలను అనుభవించే అవకాశం ఉంటుంది. ఎందుకనగా వారు భోగములను చూడలేదు, అనుభవించలేదు లేదా ఏ కాలేజీలోనూ ప్రవేశమును

పొందలేక వేదాంత అధ్యయనం చేసేవారు సాధారణ భోగము లభించినా వేదాంతమును వదలిపెట్టి భోగమును అనుభవించాలి అనుకునేవారు ఉత్తమ అధికారులు కాదు.

దృశ్య వస్తువులన్నింటిలోనూ అస్తిత్వము మరియు ప్రకాశత్వము ఉంటాయి. వ్యాప్తి-"యత్ర యత్ర దృశ్యత్వం తత్ర తత్ర అస్తిత్వం ప్రకాశత్వం" ఎక్కడైతే దృశ్యత్వము ఉంటుందో అక్కడ అస్తిత్వం ప్రకాశత్వం ఉంటాయి. వ్యాపకము: అస్తిత్వం ప్రకాశత్వం. వ్యాప్యం: దృశ్యత్వం. ఇది సమవ్యాప్తా? విషమవ్యాప్తా? వ్యాప్తి-"యత్ర యత్ర అస్తిత్వం ప్రకాశత్వం తత్ర తత్ర దృశ్యత్వం" ఎక్కడైతే అస్తిత్వం ప్రకాశత్వం ఉంటాయో అక్కడ దృశ్యత్వం ఉంటుంది అనేది సరైనది కాదు అందువలన ఇది విషమవ్యాప్తి. దృశ్యము లేనప్పుడు అస్తిత్వము ప్రకాశత్వము తొలగిపోవడంలేదు. ఉదాహరణ: సుషుప్తి అవస్థ. సుషుప్తిలో నా యొక్క అస్తిత్వం ఉంటుంది మరియు నాకు ఏమీ తెలియదు. నేను సుఖంగా నిద్రపోయాను అనే జ్ఞానం ఉంటుంది. అస్తిత్వము ప్రకాశత్వము కేవలం దృశ్యధర్మములు మాత్రమే కాదు. ద్రష్ట (చూసేవాడు) యొక్క ధర్మాలు కూడా. అందువలన దృశ్యత్వమును తొలగించినప్పటికీ అస్తిత్వం, ప్రకాశత్వం ఉంటాయి. శ్లోకాలను వల్లె వేసేవారు, పునరావృతం చేసేవారు ఉత్తమ అధికారులు కాదు. అన్ని దృశ్యాలలో ఉన్న ఈ అస్తిత్వము ప్రకాశత్వము ఎవరి యొక్క ధర్మాలు? దృశ్యము లేనప్పుడు ఈ ధర్మాలు ఉన్నాయి, అనగా ఈ ధర్మాలు దృశ్యానికి చెందినవి కాదు అని ఈ రకంగా ఎవరైతే ఆలోచిస్తున్నారో వారు ఉత్తమ అధికారులు.

సాధకుడు సాధారణ విధానంలో అధ్యయనం చేస్తూ కొంతవరకు అర్థం చేసుకుంటున్నాడు కానీ కొన్ని కారణాల వలన స్పష్టమైన జ్ఞానం కలగడం లేదు. ఆ కారణాలు 1.సాధారణ విధానంలో అధ్యయనం 2.సరైన గురువుద్వారా మార్గ దర్శకాన్ని పొందకపోవడం 3.మధ్యలో ఏదైనా సమాచారం రావడం వలన అధ్యయనమును ఆపివేసి వెళ్ళిపోవడం.

దేనియందు ఈ అస్తిత్వము, ప్రకాశత్వము ఆధారపడకుండా ఉన్నాయి? ఏడవ శ్లోకంలో గురువు చెప్పిన సమాధానమును ఈ ప్రశ్నతో అన్వయము చేయవలెను.

ఎందుకు దీనిని తెలుసుకోవాలనుకుంటున్నారు? సందేహం ఉంది కనుక. ఆ సందేహము ఏమిటనేది తరువాతి శ్లోకంలో వివరిస్తున్నారు.

> ఈ శరీరము దుఃఖము, సుఖము నివసించే యిల్లు. ఇందులోకి ఈ రెండూ వస్తూనే ఉంటాయి. ఈ రెండింటినీ సమదృష్టితో ఆదరించాలి. ఎన్నో సంవత్సరాలు అనుభవించవలసిన దుఃఖాన్ని సంత్‌సంగి కొన్నిరోజులు మాత్రమే అనుభవిస్తాడు. ఏ విషయానికి బాధపడి విచారించకూడదు.
>
> **-మహరాజ్ రాధాస్వామి సత్సంగ్ బ్యాస్**



## కార్యక్రమములు
## మాతృఆశ్రమం

**ది.05-09-2025 శుక్రవారము :** ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా గురుకుల పాఠశాలలో ఉదయం సభ నిర్వహింపబడును.

**ది.09-09-2025 సోమవారము :** శ్రీ శివానంద మహరాజ్ జయంతి సందర్భంగా ఓంకార మందిరంలో ఉదయం స్వామి పాదుకాపూజ జరుపబడును.

**ది.21-09-2025 ఆదివారము :** మహాలయ అమావాస్య సందర్భంగా ఉ॥10.00 గం॥లకు అన్నపూర్ణ మందిరంలో శ్రీ దుర్గాదేవి అష్టోత్తర శతనామావళితో దేవీపూజాదులు జరుపబడును.

**ది.24-09-2025 బుధవారము :** స్వామి చిదానంద జయంతి సందర్భంగా ఓంకార మందిరంలో ఉదయం స్వామి పాదపూజ జరుపబడును.

### కార్యక్రమములు-మాతృఆశ్రమం

**ది.22-09-2025 సోమవారము నుండి 02-10-2025 గురువారము వరకు :** పూజ్యశ్రీ ఓంకారస్వామిజీ దివ్యాశీస్సులతో, పూజ్యశ్రీ జ్ఞానేశ్వరీ మాతాజీ ఆధ్వర్యంలో, స్వామిని వినమ్రానంద సరస్వతివారి పర్యవేక్షణలో మాతృఆశ్రమంలో శరన్నవరాత్రి ఉత్సవములు జరుపబడును.

**ది.22-09-2025 సోమవారము నుండి 02-10-2025 గురువారము వరకు :** సోమవారం 22-09-2025 తేదీన ఉదయం గం.7.30ని॥లకు కలశస్థాపన, శ్రీ గణేషపూజతో ప్రారంభించి, ఉదయము, సాయంత్రము గం.6.00లకు దుర్గ అష్టోత్తర శతనామావళి అర్చన జరుపబడును.

**ది.26-09-2025 శుక్రవారము నుండి 02-10-2025 గురువారము వరకు :** శ్రీ లక్ష్మీఅష్టోత్తర శతనామావళితో పూజ జరుపబడును.

**ది.29-09-2025 సోమవారము నుండి 01-10-2025 బుధవారము వరకు :** శ్రీ సరస్వతీ దేవి అష్టోత్తర శతనామావళి అర్చన జరుపబడును.

**ది.02-10-2025 గురువారము :** విజయదశమి సందర్భంగా ఉదయం దేవీ అష్టోత్తర శతనామావళితో పూజ, సాయంత్రం గం॥6.00లకు శమీ పూజ జరుపబడును.

## విరాళములు

| | | |
|---|---|---|
| 1. | శ్రీ ముష్టి సూర్యప్రకాశరావు (కాకినాడ) | 7,500/- |
| 2. | శ్రీ సానిపిని వీర్రాజు గారు (వేట్లపాలెం) | 3,200/- |
| 3. | శ్రీ వాకాడ శ్రీనివాసరావు గారు (గరివిడి) | 5,000/- |
| 4. | శ్రీమతి రంజన కుమారి జీ, అపర్ణ జీ (హైదరాబాదు) అన్నదానం నిమిత్తం | 10,000/- |
| 5. | శ్రీ టి.ఎస్.ఆర్. మూర్తి గారు (హైదరాబాదు) | 2,00,000/- |
| 6. | శ్రీ జి.గంగాధర్ (అనకాపల్లి) | 7,500/- |
| 7. | శ్రీ సీతారామ సేవా ట్రస్టు (హైదరాబాదు) | 5,000/- |
| 8. | శ్రీ ఎన్. పవన్‌కుమార్ రెడ్డి గారు (హైదరాబాదు) | 5,000/- |
| 9. | సూర్యతేజ సొల్యూషన్స్ విద్యానిధి నిమిత్తం | 1,00,000/- |

## శాశ్వత అన్నదానం

1. డా॥ ఎమ్.వి. ఉషారాణి గారు & కుటుంబసభ్యులు వీరి సోదరి (లేటు) డా॥ ఎమ్.వి. కృష్ణకుమారి గారి పుట్టినరోజు సందర్భముగా 10,000/-

| | |
|---|---|
| **1. మాతృ ఆశ్రమం**<br>శ్రీ శాంతి ఆశ్రమము<br>తోటపల్లి కొండలు,పిన్ : 533 446<br>వయా శంఖవరం, కాకినాడ జిల్లా<br>సెల్ :7382009962<br>రిసెప్షెన్ : 7815890094<br>e-mail : srisanthiashram@gmail.com | **4. కోటగిరి శాఖ**<br>పీస్ సెంటర్, డార్‌మోనా రోడ్,<br>కోటగిరి-643217, నీలగిరిజిల్లా,<br>తమిళనాడు,<br>ఫోన్ : 04266- 271945<br>e-mail: vsvmsktg@yahoo.com<br>vsvmsktg@gmail.com |
| **2. విశాఖ : శాంతి ఆశ్రమము**<br>లాసన్స్‌బే, పెదవాల్తేరు-530 017<br>విశాఖపట్నం<br>ఫోన్ : 0891 - 2538689<br>e-mail : srisanthiashramvsp@gmail.com | **5. కాకినాడ శాఖ**<br>శాంతి ఆశ్రమము,అశోక్ నగర్<br>కాకినాడ - 533 004<br>కాకినాడ జిల్లా |
| **3. విశ్వశాంతి క్షేత్రం**<br>కైలాసగిరి<br>విశాఖపట్నం | **6. పిఠాపురం శాఖ**<br>స్టువర్టు పేట,పిఠాపురం-533 450<br>కాకినాడ జిల్లా |

Website : www.srisantiashram.org



## దాతలకు విజ్ఞప్తి

దివ్యాత్మ స్వరూపులకు సూచన. శ్రీ శాంతి ఆశ్రమమునకు విరాళము ధన రూపంలో / చెక్కు / ఎస్.బి.ఐ. కత్తిపూడి, అకౌంట్ నెం. 11003309435 కు IFSC Code : SBIN0014774 ఆన్‌లైన్ ద్వారా పంపగలరు. మీ విరాళములకు ఇన్‌కమ్‌ట్యాక్స్ 80జి రాయితీ కలదు. మీరు ఏ విధంగా విరాళము పంపినను వ్రాత పూర్వకంగా లేదా ఇమెయిల్ ద్వారా మొబైల్ నంబరు 7382009962 మరియు రిసెప్షన్ నెంబరు 7815890094కు మీ పేరు, చిరునామా మీ మొబైల్ నంబరు తెలుపగలరు.

## శాంతి పత్రిక చందాదారులకు విజ్ఞప్తి

శాంతి పత్రిక ప్రతినెలా 1,2 & 3 తేదీలలో పోస్టు చేయబడును.

సం॥ర చందా రూ.100/-, జీవిత చందా రూ.1000/- (12 సంవత్సరముల వరకు మాత్రమే), ఎమ్.ఓ/స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కత్తిపూడి అకౌంట్ నెం.11003309435, ఆన్‌లైన్ ద్వారా ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

ఎమ్.ఓ.ఫారమ్‌లో దిగువ ఫర్ కమ్యూనికేషన్ భాగములో మీ పూర్తి చిరునామా వ్రాయాలి. తదుపరి క్రొత్త చందా లేక పాత చందా అనునది క్లుప్తముగా వ్రాయాలి. పాత చందా అయితే చందాదారు సంఖ్య వ్రాయాలి.

చందాకాలం ముగింపుకు నెలముందే రెన్యువల్ చేసుకొనవలెను. మీ అడ్రస్ మార్పు జరిగితే, ఉత్తరము ద్వారా తెలుపుతూ చందా నెంబరు వ్రాయాలి. చందా వివరములు తెలుపని యెడల సొమ్ము విరాళముగా జమచేయబడును.

కార్యదర్శి, శ్రీ శాంతి ఆశ్రమం (పోస్ట్)
వయా శంఖవరం - 533 446, తూ.గో.జిల్లా

## విన్నపము

విదేశములలో వుండు ఆశ్రమ భక్తులు విరాళములు ఈ క్రింది ఎఫ్.సి.ఆర్.ఎ (Foreign Contributions Regulation Act) బ్యాంక్ అకౌంట్‌కు తమ యొక్క నివసించే ప్రాంతములోని తమ బ్యాంక్ అకౌంట్ నుండి ఆదేశ కరెన్సీలో పంపగలరు. పంపిన పిదప వివరములు srisanthiashram@gmail.com అనే మెయిల్ ఐడికి మరియు mattavvs07@gmail.com తప్పకుండా పంపవలెను.

బ్యాంకు పేరు : State Bank of India, 11 Sansad Marg, New Delhi -110001

A/c Name : The Mission of peace - FCRA A/c No : 40127798428

Swift Code : SBININBB104

## శ్రీ శాంతి ఆశ్రమ ప్రచురణలు

| | |
|---|---|
| 1. శాంతి ప్రదాత శ్రీ స్వామి ఓంకార్ ఆత్మకథ | 100/- |
| 2. ఓంకార సద్బోధామృతము | 70/- |
| 3. సోహం | 10/- |
| 4. ఓం జపం | 10/- |
| 5. మౌనపు ఘడియలు | 30/- |
| 6. ప్రేమయే దైవము | 10/- |
| 7. భగత్సాక్షాత్కారము ఇప్పుడు ఇక్కడే | 10/- |
| 8. శాంతి దళములు | 10/- |
| 9. ఆధ్యాత్మిక మెరుపులు | 10/- |
| 10. సత్సంగ సందేశములు | 30/- |
| 11. ఓంకార సూక్తులు | 10/- |
| 12. ఓంకార స్తోత్ర కదంబం | 10/- |
| 13. శాంతి సూక్తులు | 10/- |
| 14. శాంతి ప్రార్థన | 20/- |
| 15. శ్రీ శాంతి స్తోత్రమాల | 30/- |
| 16. స్వామి ఓంకార్ ఆత్మదర్శిని | 20/- |
| 17. సందేశ తరంగిణి | 40/- |
| 18. నా చెల్లి పునర్జన్మ | 10/- |
| 19. నేను ఆంగ్లభాష ఎలా నేర్చుకొన్నాను. | 20/- |
| 20. శ్రీశ్రీశ్రీ ఓంకార స్వామి స్తోత్రము | 20/- |
| 21. శాంతి దూత స్వామి ఓంకార్ | 30/- |
| 22. స్వామి ఓంకార్ జీవిత విశేషాలు | 10/- |
| 23. శ్రీ శాంతి ఆశ్రమ చరిత్ర (1917-2020) | 100/- |
| 24. ధ్యానము | 30/- |
| 25. పూజ్యశ్రీ జ్ఞానేశ్వరి మాతాజీ వారి దివ్య సందేశములు దేశ విదేశీయ పర్యటనలు | 50/- |
| 26. ప్రార్థనలు - ధ్యానములు | 20/- |
| 27. విశ్వ ప్రార్థన | 20/- |
| 28. శ్రీ శాంతి ఆశ్రమం శతాబ్ది సంచిక | 120/- |
| 29. నిత్య సందేశములు | 20/- |
| 30. ఆంతర్య భావనలు | 20/- |
| 31. శ్రీ ఓంకార బోధామృతం | 20/- |
| 32. నాల్గు దశలలో ఉపదేశము | 10/- |
| 33. శాంతి ప్రార్థన - స్వామి ఓంకార్ | 20/- |

This Periodical is Registered with Registar of Newspapers, New Delhi Vide R.No. 3447/57, Dt. 18-12-20 Permitted to Post Under Concessional Postage Vide AP/KD-24/2024-2026

## SRI SANTI ASHRAM ENGLISH PUBLICATIONS

| | |
|---|---|
| 1. Auto Biography of swami Omkar (2 Volumes) | Rs. 150/- |
| 2. Life and Teachings of Swami Omkar | Rs. 10/- |
| 3. Soham | Rs. 10/- |
| 4. Cosmic Fast | Rs. 20/- |
| 5. Meditation | Rs. 10/- |
| 6. Om Japa | Rs. 10/- |
| 7. Control of Mind | Rs. 30/- |
| 8. Cosmic Flashes | Rs. 10/- |
| 9. In the Hours of Silence | Rs. 10/- |
| 10. The Soul of Omkar | Rs. 10/- |
| 11. How I learned English | Rs. 10/- |
| 12. Reincarnation of my Little Sister | Rs. 10/- |
| 13. God Realization Now and Here | Rs. 10/- |
| 14. Mystic Prayers and Poems | Rs. 20/- |
| 15. The Divine Voice of Omkar | Rs. 40/- |
| 16. Auto Biography of Omkar (Revised Edition) | Rs. 100/- |
| 17. Petals of Peace | Rs. 20/- |
| 18. The Story of my life and Work | Rs. 10/- |
| 19. Priceless legacy of Swami Omkar | Rs. 10/- |
| 20. The Four Initiations | Rs. 10/- |
| 21. Musings | Rs. 20/- |
| 22. Peace Prayer | Rs. 20/- |

**THE MISSION OF PEACE**

**శ్రీ శాంతి ఆశ్రమము**

పోస్టు: శాంతి ఆశ్రమము

(వయా) శంఖవరం - 533 446

కాకినాడ జిల్లా, (ఆం.ప్ర.)

ఫోన్ : 7382009962

email: srisanthiashram@gmail.com

www: www.srisantiashram.org

Book Post

____________________

____________________

____________________

Published by MVV Satyanarayana on behalf of The Mission of Peace - Sri Santi Ashram and printed at Mohan Graphics, Kakinada - 533 001. Ph:0884-2361419 and Published at Thotapalli Hills-533 446, Ph: 73820 09962 Editor : Swamini Vinamrananda